# ప్రజా తపన

prajathapana.com

News that matters

సంపుటి :01 సంచిక: 132 శనివారం 08 జులై 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




**సత్యం, పవిత్రత,నిస్వార్ధం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**

# జపాన్-ఇండియా నావికా బలం మరింత బలపడుతుంది

**భారత నావికా దళ సత్తా అద్భుతం**

**జపాన్ అడ్మిరల్ నిషియమా**

**జపాన్ నేవీ పని తీరు చూశాం**

**తూర్పు నావికా దళం వైస్ అడ్మిరల్**

**గురుచరణ్ సింగ్**


**ఏడో వార్షిక జిమెక్స్-2023 సర్వ సత్తాక**

**ప్రదర్శనలు ప్రారంభం**

**విశాఖ పట్టణం :**

భారత్-జపాన్ దేశాల మధ్య భద్రత, అంతర్గత సత్తా తెలుకునేందుకు వీలు గా జిమెక్స్-2023 పేరిట మూడ్రోజుల పాటు ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు ఇరు దేశాల నేవీ ప్రతినిధులు ప్రకటిం చారు. పసిఫిక్ రీజియన్ లో 12ఏళ్ల తరువాత ఏడో వార్షిక ద్వైపాక్షిక ఒప్పం దాల ఒడంబడిక నేపథ్యంలో గాలి, నీటి ఉపరితలం,సముద్ర భూగర్భం లోనూ సర్వసత్తాక ప్రదర్శనలు చేసి ఒకరి బలాలు ఒకరు తెల్సుకుంటామ ని పేర్కొన్నారు.అయితే ఈ ప్రదర్శన కేవలం ఇరుదేశాల మధ్య స్నేహ భావ సంబంధాలు పెంచుకునేందుకే గానీ, సాంకేతికత సహా పలు అంశాల్లో ఏటి కేడు బలం పెంచుకునే ఉద్దేశ్యం మాత్రమేనన్నారు. విశాఖలోని డాక్ యార్డులో నిలిపిన ఐఎన్ఎస్ కొమర్తా షిప్ లో భారత్ తరపున రియర్ అడ్మిరల్ గురుచరణ్ సింగ్, జపాన్ తరపున ఆర్ఏ నిషియామా మాట్లాడా రు.ఇరుదేశాల మధ్య





## 9 నుంచి వారాహి యాత్ర

**,అమరావతి**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి విజయ యాత్ర రెండో ఫేజ్ షెడ్యూల్ ఖరారైంది. ఏలూరు నుంచి రెండో విడత యాత్ర చేపట్టాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈనెల 9వ తేదీ సాయంత్రం 5గంటలకు ఏలూరులో నిర్వహించే బహిరంగసభతో యాత్ర ప్రారంభమవుతుందని జనసేన పార్టీ నేత పి.హరిప్రసాద్ తెలిపారు. వారాహియాత్రి రెండో దశ గురించి చర్చించేందుకు హైదరబాద్ నుంచి గన్నవరం వచ్చిన పవన్.. మంగళగిరి పార్టీ కార్యాలయంలో రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌తో సుదీర్ఘంగా చర్చించారు. ఈ భేటీలో ఏలూరుతో పాటు దెందులూరు, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, తణుకు నియోజకవర్గాల నాయకులతో స్థానిక రాజకీయ పరిస్థితులపై పవన్ చర్చించనున్నారు.ఇక పవన్ కల్యాణ్ చేపట్టిన తొలి విడత వారాహి యాత్ర సూపర్ సక్సెస్ అయింది. వారాహి యాత్రకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. ఎక్కడ సభ పెట్టినా.. ఇసుకేస్తే రాలనంతగా ప్రజలు,

## జూలై 14 చంద్రయాన్...

**నెల్లూరు,జూలై 7 :**

చంద్రుడిపై పరిశోధనలు లక్ష్యంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపడుతున్న చంద్రయాన్ 3 ప్రయోగానికి తేదీ, సమయాన్ని ఇస్రో ప్రకటించింది. జూలై 14న మధ్యాహ్నం 2.35 నిమిషాలకి ప్రయోగం చేపడతామని ఇస్రో ట్వీట్ చేసింది.ఇటీవలే ఈ ప్రయోగంలో భాగంగా చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని జీఎస్ఎల్వీ-ఎంకే ఎ౩ఎ (జియోసింక్రోనస్ లాంచ్ వెహికల్ మార్క్ ఎ౩ఎ) తో అనుసంధానించారు. చంద్రుడిపైకి



## రాహుల్ కు హైకోర్టులో చుక్కెదురు

**8 ఏళ్ల పోటీకి అనర్హత**

**న్యూఢిల్లీ, జూలై 9 :**

మోదీ ఇంటిపేరుకు సంబంధించిన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీకి గుజరాత్ హైకోర్టు నుంచి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. రాహుల్ గాంధీ పునర్విచారణ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ట్రయల్ కోర్టు తీర్పు సరైనదేనని, ఆ ఉత్తర్వుపై జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని, అందుకే దరఖాస్తును కొట్టివేస్తున్నట్లు గుజరాత్ హైకోర్టు పేర్కొంది.రాహుల్‌గాంధీకి గుజరాత్ హైకోర్టులో చుక్కెదురు అయ్యింది. పరువు నష్టం కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. మోదీ ఇంటిపేరుపై వ్యాఖ్యానించినందుకు దోషిగా తేలిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి శుక్రవారం చాలా ముఖ్యమైన రోజు. మోదీ ఇంటిపేరుకు సంబంధించిన పరువు నష్టం కేసులో విధించిన శిక్షపై రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై గుజరాత్ హైకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. ఈ నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరూ పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. ఈ అంశంపై గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హేమంత్ ప్రచాక్‌తో కూడిన సింగిల్



బెంచ్ తీర్పు వెలువరించారు. రాహుల్ గాంధీని సూరత్ కోర్టు దోషిగా నిర్ధారించి మార్చి 23న రెండేళ్ల జైలు శిక్ష

## 3 రోజుల పాటు సీఎం కడప పర్యటన

**కడప, జూలై 7:**

సీఎం జగన్ వైఎస్సార్ జిల్లా పర్యటన పూర్తి షెడ్యూల్ ఇదే..
ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 3 రోజులపాటు వైఎస్సార్ జిల్లాలో పర్యటించనున్నారు. జూలై 8 నుంచి 10 వరకు మూడు రోజుల పాటు సీఎం జగన్ పర్యటన ఖరారైంది. జూలై 8న ఆయన తండ్రి, ఉమ్మడి ఏపీ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమంలో సీఎం పాల్గొనేందుకు వైఎస్సార్ జిల్లాకు వెళ్తున్నారు. శనివారం మధ్యాహ్నం 2.05 గంటలకు వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయ, వైఎస్సార్ ఘాట్‌కు సీఎం జగన్ చేరుకుని జయంతి సందర్భంగా వైఎస్సార్ ఘాట్ వద్ద ఆయనకు నివాళులు అర్పించనున్నారు. కార్యక్రమం పూర్తయ్యాక ఇడుపులపాయలో తన



నివాసానికి సీఎం జగన్ చేరుకోనున్నారువైఎస్ఆర్ జిల్లాలో రెండో రోజు పర్యటనలో భాగంగా సీఎం జగన్ 9వ తేదీ ఉదయం 9.20 గంటలకు గండిపేట చేరుకుంటారు. గండిపేట వద్ద ఒబెరాయ్ హోటల్ నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం వ్యూ పాయింట్‌ను పరిశీలిస్తారు. ఆ తర్వాత సీఎం జగన్ పులివెందుల చేరుకుని నూతనంగా నిర్మించిన

## ఫలక్ నామా ఎక్స్ ప్రెస్ లో అగ్ని ప్రమాదం


**యాదాద్రి**

ఇటీవల కాలంలో తరచూ ఏదో ఒక ప్రాంతంలో రైలు ప్రమాదాలు జరుగుతుండడం చూస్తూనే ఉన్నాం. కాగా తాజాగా ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. హౌరా నుంచి సికింద్రాబాద్ వస్తున్న రైలు.. తెలంగాణలోని యాదాద్రి జిల్లా పగిడిపల్లిలోకి రాగానే ఒక్కసారిగా ఏర్పడిన షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్నాయి. ఈ మంటల్లో ఎస్ 4, ఎస్5, ఎస్ 6 బోగీలు పూర్తిగా మంటల్లో చిక్కుకుని దగ్ధమయ్యాయి. కాగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలతో మంటలు ఎగిసిపడ్డాయి. రైల్లో పొగలు రావడంతో అప్రమత్తమైన రైల్వే సిబ్బంది లోకోపైలెట్ కు సమాచారం అందించారు. దీనితో వెంటనే స్పందించిన లోకోపైలెట్ రైలును నిలిపివేయడంతో ప్రయాణకులంతా పరుగు పరుగున రైలు నుంచి దిగిపోయారు. దీనితో పెను



ప్రమాదం తప్పిందనే చెప్పాలి.ఫలక్ నామా ప్రమాదం వెనుక

సౌత్ సెంట్రల్ రైల్వేకు గుర్తు తెలియని వ్యక్తి ఇటీవల బెదిరింపు లేఖ రాశాడు. త్వరలో బాలాసోర్ తరహా ఊహకందని ట్రైన్ యాక్సిడెంట్ జరుగుతుందని ఫ్రమ్ అడ్రస్ లేని ఆ లేఖలో పేర్కొన్నారు. వారంలో ఒడిశా తరహాలోనే ప్రమాదం జరుగుతుందని బెదిరింపులకు పాల్పడ్డాడు. హైదరాబాద్ ? ఢిల్లీ మార్గంలో ఘటన జరుగుతుందని హెచ్చరించాడు. ఆగంతకుడి నుంచి దాదాపు నాలుగు రోజుల క్రితం ఈ వార్నింగ్ లెటర్ అధికారులకు చేరింది. దాంతో వెంటనే అలెర్టయిన అధికారులు పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మూడు రోజుల కిందట



## ట్విట్టర్ కు పోటీగా థ్రెడ్

**న్యూయార్క్, జూలై 7:**

ట్విట్టర్ కు పోటీగా మెటా నుండి థ్రెడ్స్ అంటూ సరికొత్త యాప్ వచ్చింది. ఈ కొత్త ప్లాట్‌ఫారమ్ ను ప్రారంభించిన నాలుగు గంటల్లోనే 5 మిలియన్ల మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. థ్రెడ్స్ యాప్ ను చూస్తే ఇంతకు ముందు ఎక్కడో చూశాం అనే భావన మనకు కలుగుతుంది. వాడితే.. ఇంతకు ముందు వాడాము అని అనిపిస్తుంది. ఎందుకంటే ఇది దాదాపు ట్విట్టర్ ను పోలి ఉంది. థ్రెడ్స్‌లో వెబ్ లింక్‌లు, ఫొటోలు, వీడియోలను, 500 వరకు వర్డ్స్‌ను పోస్ట్ చేయవచ్చు.

## జపాన్-ఇండియా నావికా బలం మరింత బలపడుతుంది

(మొదటిపేజీ తరువాయి)

స్నేహ సంబంధా లు కొనసాగుతున్నాయని తెలిపారు...జపాన్ ఇండియా మారిటైమ్ ఎక్సర్ సైజ్- 2023..గురుచరణ్ మాట్లాడుతూ ఇరు దేశాల నేవీ సిబ్బంది ప్రస్తుతం హార్బర్ లో తమ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని, సీ ఫేస్ లో కూడా 8నుంచి 10వరకు మళ్లీ ప్రదర్శనలు ఉంటాయన్నారు. వృత్తి పరంగా ఏళ్ల తరబడి పొందిన సం యుక్త శిక్షణ ఇక్కడ ఉపయోగపడు తుందని, గతంలో నిర్వహించిన మిలాన్, వచ్చే ఫిబ్రవరిలో మరోమారు నిర్వహించే మిలాన్ ప్రదర్శనలకు కూడా ఇవి ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. షిప్, ఎయిర్ క్రాఫ్ట్, ఫైటర్, ట్యా0కర్, సబ్ మెరైన్ వంటి వాటితో సర్వ సత్తాక ప్రదర్శనలు చేయడం వల్ల జపాన్-ఇండియా నేవీ మధ్య మరింత స్నేహాభావం పెరుగు తుందని భావిస్తున్నామన్నారు.

# 9 నుంచి వారాహి యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

జనసేన కార్యకర్తలు, పవన్ అభిమానులు తరలివచ్చారు. నిండుగా కనిపించిన పవన్ సభలు అధికార, ప్రతిపక్ష పార్టీల్లో సైతం ఆందోళన కలిగించాయి. అయితే వారాహి తొలి విడత యాత్ర మొత్తం ప్రజా సమస్యలపై.. ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అధికార పార్టీ నేతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో రెండో విడత యాత్రపై జనసేన పార్టీ, ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దృష్టి సారించారు. పశ్చిమగోదావరి నుంచే యాత్ర కొనసాగించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# జూలై 14 చంద్రయాన్...

(మొదటిపేజీ తరువాయి)

భారత్ ఉపగ్రహాన్ని పంపుతున్న మూడో ప్రయోగం ఇది. చంద్రయాన్-2 కు కొనసాగింపుగా దీన్ని ఇస్రో చేపడుతోంది. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ కోసం ఈ ప్రయోగాన్ని చేపడుతున్నారు. ఇప్పటి వరకు రష్యా, అమెరికా, చైనా మాత్రమే చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేయగలిగాయి. జులై 13వ తేదీన చంద్రయాన్ -3 ప్రయోగాన్ని చేపట్టేందుకు అన్ని సిద్ధం చేస్తోంది ఇస్రో. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరి కోట స్పేస్ సెంటర్ నుంచి ఈ మిషన్ ను చేపట్టనున్నారు.

# 3 రోజుల పాటు సీఎం కడప పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

మున్సిపల్ ఆఫీసు భవనాన్ని ప్రారంభించనున్నారు.మున్సిపల్ ఆఫీసు ప్రారంభం అనంతరం పులివెందుల, రాణితోపు చేరుకుని నగరవనాన్ని జగన్ ప్రారంభించనున్నారు. అక్కడ నుంచి గరండాల రివర్ ఫ్రెంట్ చేరుకుని కెనాల్ డెవలప్‌మెంట్ ఫేజ్ ?1 పనులను ప్రారంభించనున్నారని అధికారులు తెలిపారు. అనంతరం పులివెందులలోని నూతనంగా నిర్మించిన (వైఎస్సార్ ఐఎస్‌టిఏ) స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభిస్తారు. పులివెందులలోని ఏపీ కార్ల్‌లో ఏర్పాటు చేసిన న్యూ టెక్ బయో సైన్సెస్‌ను సీఎం జగన్ ప్రారంభించున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు పులివెందులలో వైఎస్సార్ స్పోర్ట్స్ అకాడమీకి ప్రారంభోత్సవం చేయనున్నారు. కార్యక్రమం అనంతరం ఇడుపులపాయ చేరుకోనున్నారుసోమవారం మూడోరోజూ సైతం జగన్ వైఎస్సార్ జిల్లాలోనే పర్యటించనున్నారు. జులై 10న ఉదయం 9 గంటలకు ఇడుపులపాయ నుంచి బయలుదేరి జగన్ కడప చేరుకోనున్నారు. కడప పట్టణంలోని రాజీవ్ మార్గ్, రాజీవ్ పార్కుతో పాటు పలు అభివృద్ధి పనులనూ ప్రారంభించనున్నారు. అనంతరం కడప నుంచి కొప్పర్తికి జగన్ బయలుదేరి వెళ్లనున్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడలో అల్ డిక్సన్ యూనిట్‌ను ప్రారంభించనున్నారు. అక్కడ పలు పారిశ్రామిక యూనిట్లకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం కొప్పర్తి నుంచి కడప చేరుకుని అక్కడ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.30 గంటలకు సీఎం జగన్ తాడేపల్లి నివాసానికి చేరుకోనున్నారు.

# ట్విట్టర్ కు పోటీగా థ్రెడ్

(మొదటిపేజీ తరువాయి)

థ్రెడ్స్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇప్పటికే మీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా వెరిఫైడ్ అయి ఉంటే థ్రెడ్స్ యాప్‌లోనూ అకౌంట్ ఆటోమేటిక్‌గా ధ్రువీకరించబడుతుంది. యాప్‌ను యాపిల్ స్టోర్ నుంచి సైతం ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. థ్రెడ్స్ యాప్‌లో ఇన్ స్టాగ్రామ్ ఐడీతో లాగిన్ చేసుకోవచ్చు. థ్రెడ్స్ ట్విట్టర్ లాగే టెక్స్ట్ ఆధారిత సోషల్ మీడియా యాప్. ప్రస్తుతం ట్విట్టర్‌ను ఉపయోగిస్తున్న వారికి థ్రెడ్స్‌ను వాడడంలో పెద్దగా సమస్యలుండవని అంటున్నారు. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్‌తో సహా 100 కంటే ఎక్కువ దేశాల్లో ఈ యాప్ అందుబాటులోకి వచ్చింది. థ్రెడ్స్ యాప్ కోసం డీ సెంట్రలైజ్డ్ సోషల్ మీడియా ప్రోటోకాల్ సంస్థ యాక్టివిటీ పబ్‌తో మెటా చేతులు కలిపింది. ఈ సంస్థ వెబ్ సర్వర్‌లకు వెబ్‌బ్రౌజర్‌లు యాప్ ఇంటర్ ఫేస్‌కు అనుసంధానం చేసేలా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. జుకర్‌బర్గ్ సారథ్యంలోని మెటా సెలెక్టెడ్ సెలబ్రిటీలు, క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్ల్యుయెన్సర్లతో ప్రయోగాత్మకంగా ఈ యాప్‌ను కొన్ని నెలలుగా పరీక్షించినట్లు తెలుస్తోంది.

# ఫుడ్ కమీషన్ ఛైర్మన్ తనిఖీలు

**బేతంచెర్ల**

మండలంలో శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి తనిఖీల పర్యటన సాగింది.మండలంలోని సిమెంట్ నగర్ లో మొదట ప్రభుత్వ పాఠశాల,అంగన్ వాడి సెంటర్ ను తనిఖీలు నిర్వహించి, అనంతరం పట్టణంలోని అతిథి గృహం లో విలేకర్ల సమావేశంలో నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఒక్క గ్రామాన్ని సందర్శించామని అక్కడ అన్నం,సాంబారు మెనూ అన్ని బాగున్నాయని, కోడి గుడ్ల పరిమాణం చాలా చిన్నదిగా ఉందని,ఆ సమస్య మళ్ళీ పునరావృత్తం కాకుండా చూడాలని ఏజన్సీ నిర్వాహకులతో మట్లాడామని, ఎక్కడైనా రేషన్ బియ్యం కొలతలలో తేడాలు, చక్కెర,బెడలు అధిక ధరలకు ఎండియు లు విక్రయితే వీడియో రూపంలో మాకు 9490551117 అనే చారవాణి కి సాక్ష్యాధారాలతో పంపితే సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం ఎండియు రామ నాయుడు ల బృందం ఆయనను సత్కరించి,తమ సమస్యలు తెలిపారు.పట్టణంలోని అంగన్ వాడి సెంటర్,బీసీ గురుకుల పాఠశాల మెస్ సెంటర్, స్టోర్ రూము, విద్యార్థుల అభిప్రాయాలు,వంటివి అడిగి తెలుసుకున్నారు.అనంతరం. ఎక్కడికెళ్లినా ఫుడ్ కమిషన్ ఛైర్మన్ అంటేనే హడలెత్తించే వ్యక్తి మండలంలో మాత్రం చూసి చూడనట్లు తనిఖీలు నిర్వహించి,అన్నీ బాగున్నాయి, అంతా ఒకే అనడంలో ఆంతర్యమేమని మండల వాసులు గుస గుస్సలుగా చర్చించుకోవడం గమనార్హం.

# రాహుల్ కు హైకోర్టులో చుక్కెదురు

(మొదటిపేజీ తరువాయి)

విధించింది.రాహుల్ గాంధీపై కనీసం 10 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని కోర్టు పేర్కొంది. హైకోర్టు ఈ నిర్ణయం తర్వాత, రాహుల్ గాంధీ ఇకపై 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయలేరు, అలాగే పార్లమెంటు సభ్యుని (ఎంపీ) హోదాపై సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోలేరు. హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకోవచ్చు. రాహుల్ లోక్ సభ సభ్యత్వం ఇప్పటికే ముగిసింది. అంతకుముందు రాహుల్ గాంధీ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు మధ్యంతర ఉపశమనం ఇవ్వడానికి నిరాకరించింది మరియు వేసవి సెలవుల తర్వాత తుది ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపింది.

2024 లోక్?సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. రాహుల్? గాంధీపై గుజరాత్? హైకోర్టు ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్? కు కూడా షాక్? తగిలినట్టు అయ్యింది. ఏదైనా కేసులో దోషిగా తేలితే, సంబంధిత వ్యక్తి 8ఏళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకూడదని నిబంధనల్లో ఉంది. అలాంటిది.. 2024 ఎన్నికల వేళ రాహుల్? గాంధీ పోటీ చేయకపోతే ఎలా? అని కాంగ్రెస్? శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. హైకోర్టు తీర్పుపై ఇప్పుడు రాహుల్ గాంధీకి ఒక్కటే ఆప్షన్ మిగిలింది. అదే సుప్రీంకోర్టుకు వెళ్లడం . సుప్రీంకోర్టులో పిటిషన్ వేసుకుని రెండేళ్ల జైశిక్షపై స్టే తెచ్చుకుంటే తప్ప.. ఆయనకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంది. ఇప్పుడు రాహుల్ గాంధీ ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఏదైనా నేరానికి పాల్పడి, రెండు సంవత్సరాల కంటే తక్కువ కాకుండా జైలు శిక్ష విధించబడిన వ్యక్తి సబ్-సెక్షన్ (1) లేదా సబ్-సెక్షన్ (2)లో సూచించిన ఏదైనా నేరం కాకుండా అటువంటి నేరారోపణ తేదీ నుండి అనర్హులు అవుతారు . అతను విడుదలైనప్పటి నుండి మరో ఆరు సంవత్సరాల పాటు అనర్హుడిగా కొనసాగాలి. ఈ నిబంధన ప్రకారం రాహుల్ గాంధీ అనర్హుడవుతారు.సుప్రీంకోర్టులోనూ శిక్షపై స్టే లభించకపోతే ఆయన జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని రకాల న్యాయస్థానాల్లో అవకాశాలు కోల్పోయిన తర్వాత ఆయన .. జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుంది. ఇలా జైలుకు వెళ్తే.. పరువు నష్టం కేసులో జైలుకు వెళ్లిన ప్రధాని పదవికి పోటీ పడే నేతగా చరిత్రకెక్కుతారు. రెండేళ్ల పాటు జైల్లో ఉంది. విడుదలైన తర్వాత ఆరేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయాడనికి అనర్హులు అవుతారు. ఈ కారణంగా రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో వేయబోయే పిటిషన్‌పై ఆసక్తి ఏర్పడుతోంది.

# ఫలక్ నామా ఎక్స్ ప్రెస్ లో అగ్ని ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

రైల్వే అధికారులు తమకు సమాచారం అందించారని నార్త్‌జోన్ డీసీపీ చందనాదీప్తి చెప్పారు. లెటర్ ఎక్కడి నుంచి వచ్చింది.. ఎవరు పంపారు అనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. లేఖ వచ్చిన కొన్ని రోజుల్లోనే ఈ ఘటన జరగడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులను బస్సుల్లో తరలిస్తున్నారు అధికారులు. ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లోని కొన్ని బోగీలు మంటల్లో కాలిబూడిదవగా.. ప్రయాణికులు అప్రమత్తమై దిగిపోయారు. మిగిలిన బోగీలతో ట్రైన్ సికింద్రాబాద్ చేరుకోగా.. అక్కడే ఉండిపోయిన ప్రయాణికులను తరలించేందుకు బస్సులు ఏర్పాటు చేశారు.రైల్లో మంటలు చెలరేగగానే అంతా బయటకు పరుగులు తీశారనీ చెబుతున్నారు ప్రత్యక్ష సాక్షులు. మంటల్ని గుర్తించగానే బ్యాగులు చేతుల్లోకి తీసుకుని అంతా కిందకు దూకేశామంటున్నారు. ఆ సమయంలో పరిస్థితి భయానకంగా కనిపించిందనీ చెబుతున్నారు. ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ ప్రమాద ఘటన జరిగిన 10 నిమిషాల్లోనే తాము అక్కడికి చేరుకున్నామని ఔఆఖీఈ సిబ్బంది తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో తమకు కలెక్టర్ కార్యాలయం నుంచి తమకు సమాచారం అందిందని వెల్లడించారు.

### సిగిరెట్ తాగడం వల్లనే ప్రమాదం

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రైలు ప్రమాదం జరిగింది. హౌరా నుంచి సికింద్రాబాద్ వస్తున్న ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైల్లో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. వరుసగా మూడు ఏసీ బోగీల్లో మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్‌తో రైల్లో మంటలు చెలరేగినట్టుగా సమాచారం. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మాయిపల్లి దగ్గర ఘటన జరిగింది. అప్రమత్తమైన ప్రయాణికులు వెంటనే రైల్లోంచి కిందకు దిగిపోవటం ప్రమాదం తప్పింది. రైల్వే సిబ్బంది సైతం హుటాహుటినా స్పందించారు. రెండు బోగిల్లోంచి ప్రయాణికుల్ని వెంటనే కిందకు దింపేయటంతో ప్రాణనష్టం తప్పింది.హౌరా నుంచి సికింద్రాబాద్ బయల్దేరిన ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలులో మంటలు చెలరేగాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగా వ్యాపించిన మంటలు క్షణాల్లోనే రెండు బోగీలకు అంటుకున్నాయి. రైలు నిండా దట్టంగా అలుముకున్న పొగలతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన ప్రయాణికులు వెంటనే రైల్లోంచి కిందకు దిగిపోయారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్టయింది.

### క్షేమంగా చేరిన బాధితులు

యాదాద్రి జిల్లాలో బొమ్మాయిపల్లి పగిడిపల్లి మధ్య ప్రమాదం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎస్3, ఎస్4, ఎస్5, ఎస్6 బోగీల్లో మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని వెంటనే గ్రహించిన అధికారులు ప్రయాణికులను అప్రమత్తం చేశారు. ఇలా ప్రమాదంలో ఎవరికీ ఏమీ కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే ప్రమాదం కారణంగా దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్లను రద్దు చేయగా, మరికొన్ని రైళ్లను దారి మళ్లించింది. ఇదే విషయాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించింది. సికింద్రాబాద్ - రేపల్లె, సికింద్రాబాద్ - మన్మాడ్ వెళ్లాల్సిన రైళ్లను రద్దు చేశారు. తిరువనంతపురం - సికింద్రాబాద్, రేపల్లె - సికింద్రాబాద్ రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. సికింద్రాబాద్ - తిరువనంతపురం, సికింద్రాబాద్ - హౌరా, విశాఖపట్నం - లింగంపల్లి, నర్సాపూర్ -నాగర్ సోల్ రైళ్లను దారి మళ్లించారు. అంతేకాకుండా ప్రమాదం జరిగిన రైల్లోని ప్రయాణికుల కోసం.. ఘటనా స్థలం నుంచి రైల్వే అధికారులు ప్రత్యేకంగా 12 బస్సులను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ప్రయాణికులను సికింద్రాబాద్ పంపించారు. అక్కడి నుంచి వారి వారి ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అలాగే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేశారు. ప్రమాదం జరిగిన రైల్లో వచ్చిన ప్రయాణికుల గురించి, వారి బోగుగుల గురించి తెలుసుకునేందుకు 040-27786140, 86170, బీఎస్ఎన్ఎల్ - 040-27801111 నంబర్లకు ఫోన్ చేయాలని వివరించారు. ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో మొత్తం ఆరు బోగీలు దగ్ధమయ్యాయి. ఎస్-4, ఎస్-5, ఎస్-6, ఎస్-7 బోగీలు కాలి బూడిదయ్యాయి. బోగీల్లో పొగ గమనించగానే లోకో పైలెట్ ట్రైన్‌ను నిలిపివేశారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులంతా రైలు దిగి వెళ్లిపోయారు. క్షణాల్లోనే రైలు నుంచి దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్ని కప్పేశాయి. అగ్నిప్రమాదానికి గురైన బోగీలను రైలు నుంచి విడదీయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో అందరూ సురక్షితంగా బయటపడ్డారని సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటించింది. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని తెలిపింది. ప్రయాణికులంతా అప్రమత్తమై వెంటనే దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పగిడిపల్లి - బొమ్మాయిపల్లి మధ్యలో రైలు సికింద్రాబాద్ వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే ఓ వ్యక్తి అప్రమత్తమై చైన్ లాగాడు. దీంతో ప్రయాణికులంతా హుటాహుటిన రైలు దిగి వెళ్లిపోయారు. క్షణాల్లోనే రైలు నుంచి దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్ని కప్పేశాయి. మంటల్లో ఆరు బోగీలు పూర్తిగా తగులబడిపోయాయి.

# అమర్‌నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్

**శ్రీనగర్, జూలై 7**

క్షణాల వ్యవధిలో మారిపోయే వాతావరణం.. మెరుపును మించిన వేగంతో దూసుకొచ్చే వరద ప్రవాహం.. ఎటునుంచైనా జారిపడే కొండచరియలు.. పర్వతం అంచున ప్రయాణం? హిమాలయ పుణ్యక్షేత్రాల దర్శనం కోసం వెళ్లే భక్తులు, యాత్రికులకు ఇది నిత్యకృత్యం. హిందూ మత విశ్వాసాల్లో ఎత్తుకు తగ్గట్టే హిమాలయాలకు అగ్రస్థానం ఉంది. సాక్షాత్తూ ఆ పరమశివుడే కొలువైన కైలాసంగా హిమాలయ పర్వత శ్రేణులను కొలుస్తుంటారు. ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన కేదార్‌నాథ్, కైలాస్ శిఖరం, మానస సరోవర్ సరస్సు సహా పరమ శివుడి ఆలయాలు అనేకం హిమాలయ శిఖరాల్లో కొలువై ఉన్నాయి. ఒక్క శివుడే కాదు, బద్రీనాథ్‌లో విష్ణుమూర్తి, జ్వాలాముఖి, వైష్ణోదేవి క్షేత్రాల్లో అమ్మవారు, యమునోత్రి, గంగోత్రి వంటి పుణ్య నదుల జన్మస్థానాలను కూడా భక్తులు సందర్శిస్తుంటారు. ఇప్పటికీ అనేక ఆలయాలను చేరుకోడానికి నేరుగా రహదారి సదుపాయం లేదు. ఈ పరిస్థితుల్లో భక్తులు అత్యంత క్లిష్టమైన ట్రెక్కింగ్ ద్వారానే కేదార్‌నాథ్, అమర్‌నాథ్, తుంగనాథ్, యమునోత్రి వంటి ప్రదేశాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ఏడాదిలో 6 నెలల పాటు (అక్టోబర్ నుంచి ఏప్రిల్) దట్టమైన మంచుతో కూరుకుపోయే ఈ పుణ్యక్షేత్రాలను సందర్శించడానికి వీలుపడదు. కేవలం మే నుంచి అక్టోబర్ వరకు మాత్రమే యాత్రలకు వీలుపడుతుంది. అయితే సముద్ర మట్టానికి వేల అడుగుల ఎత్తులో ఉండే హిమాలయాల్లో వాతావరణం ఎప్పుడు ఎలా మారిపోతుందో అంతుబట్టదు. దానికి తోడు జూన్, జులై, ఆగస్టు నెలల్లో నైరుతీ రుతుపవనాలు చాలా చురుగ్గా కదులుతూ హిమాలయాలను తాకి వెనక్కి మళ్లుతాయి. ఆ కారణంగా అవి భారత ఉపఖండానికి విస్తారమైన వర్షపాతాన్ని ఇస్తాయి. మొత్తంగా ఇలాంటి భౌగోళిక, వాతావరణ పరిస్థితులు హిమాలయ క్షేత్రాల్లో యాత్రలు చేసే భక్తులకు తరచుగా ప్రమాదాలు తెచ్చిపెడుతుంటాయి. ఒక్కోసారి వాటి తీవ్రత ఊహకు అందనంత స్థాయిలో ఉంటుంది. 2013లో జరిగిన కేదార్‌నాథ్ వరదలు వంటి ప్రకృతి విలయం కూడా ఆ కోవలోనిదే. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వాతావరణ హెచ్చరికలను పెడచెవిన పెట్టకుండా యాత్ర చేపడితే ప్రమాదాల బారిన పడకుండా తమను తాము కాపాడుకోవచ్చు.హిమాలయాల్లో అత్యంత ఎత్తు మీద ఉన్న గుహలో ప్రకృతి సహజసిద్ధంగా ఏర్పడే మంచు లింగాన్ని దర్శించేందుకు ఏటా లక్షలాది భక్తులు తరలివెళ్తుంటారు. ఇతర యాత్రల కంటే ఈ యాత్ర మరింత క్లిష్టంగా ఉంటుంది. పహల్‌గాం వైపు నుంచి యాత్ర ప్రారంభిస్తే గుహను చేరుకోడానికి రెండ్రోజులు పడుతుంది. అదే బాల్తాల్ బేస్ క్యాంప్ నుంచి బయల్దేరితే ఒక రోజులోనే చేరుకోవచ్చు. యాత్ర మార్గంలో అక్కడక్కడా వీలున్న చోట్ల బస చేయడానికి వీలుగా తాత్కాలిక టెంట్లు, గుడారాలతో వసతి సదుపాయం ఉంటుంది. కానీ ఎక్కువ మందికి వసతి కల్పించడం సాధ్యం కాదు. అందుకే యాత్రకు రెండు వైపుల నుంచి పరిమిత సంఖ్యలోనే అనుమతిస్తుంటారు. ఎత్తైన హిమాలయాల్లో వాతావరణంలో ఆక్సిజన్ శాతం తక్కువగా ఉండడం వల్ల చాలామంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. శ్వాసకోస వ్యాధులు ఉన్నవారిని, ఆరోగ్యం ఫిట్‌గా లేనివారిని యాత్రకు అనుమతించరు. ముందుగానే తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఇన్ని జాగ్రత్తలు తీసుకుని తీరా యాత్ర మొదలుపెట్టాక.. ప్రకృతి రూపంలో అనుకోని అవరోధాలు ఎదురవుతూనే ఉంటాయి. వర్షం కురిస్తే చాలు నడక మార్గం కొండచరియలు విరిగిపడడమో లేదంటే ఒక్కసారిగా మెరుపు వరదలు దూసుకురావడమో జరుగుతుంటాయి. గత ఏడాది అమర్‌నాథ్ గుహ ఎదురుగా ఒక్కసారిగా వరద ముంచెత్తి పలువురు యాత్రికులను బలితీసుకున్న ఘటన అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అమర్‌నాథ్ యాత్రకు రెండు మార్గాల్లోనూ అధికారులు విరామం ప్రకటించారు. వాతావరణం అనుకూలించిన వెంటనే యాత్రను పునఃప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 80 వేల మందికి పైగా అమర్‌నాథ్‌ను దర్శించుకున్నారు.రానున్న 24 గంటల్లో బీహార్, తెలంగాణ మినహా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జమ్మూ కాశ్మీర్‌లో భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణం కారణంగా అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. ఉత్తరాఖండ్‌లోని చమోలిలో పర్వతాల నుండి రాళ్లు పడడంతో బద్రీనాథ్ హైవే పై రాకపోకలు నిలిచిపోయాయి. పది రోజుల వ్యవధిలో ఈ రహదారిని నాలుగు సార్లు మూతపడింది. ఉత్తరాఖండ్‌లోని పిత్తోరాగఢ్ జిల్లాలోని ధార్చులలో సంభవించిన క్లౌడ్ బరస్ట్ కారణంగా ఒక వంతెన కొట్టుకుపోయింది. ఇక్కడ చాల్ గ్రామంలో 200 మంది చిక్కుకుపోయారు. వారిని రక్షించేందుకు వెళ్లిన రాష్ట్ర విపత్తు సహాయ బృందం కూడా చిక్కుకుపోయింది. కేవలం హిమాలయ రాష్ట్రాల్లోనే కాదు, కేరళలోని పలు జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కన్నూర్, కాసరగోడ్‌లలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. అలప్పుజాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

# నెల్లూరులో లోకేష్ వర్సెస్ అనిల్



**నెల్లూరు, జూలై 7 :**

నెల్లూరు గడ్డపై నారా లోకేష్ వర్సెస్ అనిల్ కుమార్ కామెంట్స్ కాకరేపుతున్నాయి. నెల్లూరు వచ్చాక లోకేష్ ఫోకస్ అంతా మాజీమంత్రి అనిల్ పైనే అన్నట్టుగా ఉంది.నెల్లూరు గడ్డపై నారా లోకేష్ వర్సెస్ అనిల్ కుమార్ కామెంట్స్ కాకరేపుతున్నాయి. నెల్లూరు వచ్చాక లోకేష్ ఫోకస్ అంతా మాజీమంత్రి అనిల్ పైనే అన్నట్టుగా ఉంది. ఇక అనిల్ దూకుడు కూడా లోకేష్ మాత్రమే నా టార్గెట్ అన్నట్టుంది. నేతల మధ్య మాటల తూటాలు ఓ రేంజ్‌కి చేరాయి. సవాళ్ళు ప్రతి సవాళ్ళతో సింహపురిలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.మాజీ మంత్రి అనిల్ వర్సెస్ లోకేష్ కాంట్రవర్సీ నెల్లూరులో రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. నెల్లూరు నగరంలో జరిగిన యువగళం పాదయాత్ర లో మాజీ మంత్రి అనిల్ టార్గెట్ గా లోకేష్ ఘాటు విమర్శలు చేసారు. నెల్లూరు ప్రజలు నారాయణ ను ఓడించి పాలిచ్చే అవును కాదని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారంటూ అనిల్ ని టార్గెట్ చేశారు. గడిచిన 4 ఏళ్ల 2నెలల్లో అనిల్ వెయ్యి కోట్లు వెనకేసుకున్నాడని ఆరోపించారు.మనం ఇద్దరం తిరుమల వెంకటేశ్వర స్వామి దగ్గర ప్రమాణం చేద్దామా అంటూ ప్రతి సవాల్ విసిరారు మాజీ మంత్రి అనిల్. వెయ్యి కాదు 100 కోట్లు ఉన్నా? ప్రమాణం చేద్దాం రమ్మన్నారు అనిల్. చెన్నైలో నేను ఓ విల్లాలో అద్దెకు ఉంటున్నానంటూ అద్దె ఇంటి రెంటల్ అగ్రిమెంట్ చూపించిన అనిల్ చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారుమరోవైపు అనిల్‌పై చేసిన అక్రమ సంపాదనకు సంబంధించిన డాక్యుమెంట్లను విడుదల చేశారు నారా లోకేష్. లోకేష్ విడుదల చేసిన డాక్యుమెంట్లపై అనిల్ కుమార్ స్పందించారు. వెయ్యి కోట్ల ఆస్తులన్నారు. ఈ లిస్ట్ లో 2 వందల కోట్ల ఆస్తులు కూడా లేవు.. అవి కూడా నావి కావు.. నాకున్న ఆస్తులు ఇందులో 10 కోట్లు మాత్రమేనన్నారు. అయినా సరే తను ముందుగా చెప్పినట్లు నెల్లూరులోని వెంకటేశ్వరపురం తిరుమలేశుని ఆలయంలో రేపు ఉదయం 10 గంటలకు ప్రమాణం చేస్తానన్నారు మాజీ మంత్రి అనిల్. దీంతో నెల్లూరు పాలిటిక్స్ ప్రకంపనలు రేపుతున్నాయి

# జైల్లో కోడికత్తి శ్రీను నిరాహారదీక్ష

**విజయవాడ :**

ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు సీఎం జగన్‌పై విశాఖ ఎయిర్ పోర్టులో కోడి కత్తి దాడి జరిగిన సంగతి జరిగింది. 2018 అక్టోబర్ 25న 294వ రోజు పాదయాత్ర ముగించుకొని వైఎస్ జగన్ హైదరాబాద్ తిరిగి వచ్చేందుకు విశాఖపట్నం విమానాశ్రయంకు రాగా.. అదే విమానాశ్రయం క్యాంటీన్ లో పనిచేస్తున్న వెయిటర్ సెల్ఫీ తీసుకుంటానని వైఎస్ జగన్ వద్దకు వచ్చారు. అతను వస్తూనే జగన్‌పై కోళ్ల పందెలకు ఉపయోగించే కత్తితో దాడి చేశాడు. ఈ సమయంలో అప్రమత్తంగా ఉన్న వైఎస్ జగన్ సహాయకులు దాడిని అడ్డుకోవడానికి ప్రయత్నించగా.. వైఎస్ జగన్ భుజానికి కత్తి తగిలింది. అది చిన్న గాయం కావడంతో వెంటనే జగన్ విమానం ఎక్కి వెళ్లిపోయారు. కానీ, అక్కడ నుండే అసలు సినిమా మొదలైంది. జగన్ హైదరాబాద్ చేరుకున్న తరవాత సిటీ న్యూరో ఆస్పత్రిలో చేరి మూడు వారాల వరకూ అక్కడే ఉన్నారు. దీంతో అదే పెద్ద సంచలనం అయింది.అప్పట్లో కోడికత్తి జగన్ మోహన్ రెడ్డికి ఎంత గాయం చేసిందో ఆ ఆసుపత్రి వైద్యులకే తెలుసు కానీ.. దాని వలన జగన్ పొందిన లబ్ది ఎంతన్నది మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలుసు. ఈ దాడిని కూడా జగన్ తనకు సానుభూతి దక్కేలా మలచుకున్నారు. చిన్నదో పెద్దదో దాడి అయితే జరిగింది కదా. ఎవరు చేశారు ఎందుకు



చేశారనేది అనవసరం. అసలే ఎన్నికల సమయం. జరిగిన దానిని తనకు ఎంత అనుకూలంగా మలచుకుంటే అంత బెనిఫిట్. అందుకే చిన్న గాయానికి ఆసుపత్రిలో మూడు వారాల రెస్ట్ అవసరం అయింది. ఆ తర్వాత ఈ కేసు అప్పటి టీడీపీ ప్రభుత్వం మెడకి చుట్టాలని ప్రయత్నించిన సంగతి తెలిసిందే. సీఎం చంద్రబాబు, టీడీపీ నేతలు కలిసి కుట్ర పన్ని సీఎం జగన్ పై హత్యాయత్నం చేశారని పెద్ద ఎత్తున విమర్శలకు దిగి ప్రజలలో అదే నిజం అనేలా ప్రయత్నించారు.కాగా, ఆ తర్వాత వైసీపీ గెలిచినా ఈ కేసు అప్పటి నుండి ఇప్పటికీ తేలలేదు. అసలు కుట్ర దారులు ఎవరు? ఈ దాడి వెనక ఉద్దేశ్యం ఏంటన్నది ఇప్పటికీ తేలలేదు. ఈ కేసులో నిందితుడు కోడి కత్తి శీనుకు శిక్ష పడిందా లేదా తెలియదు. అతనే దోషా.. దాని వెనక ఎవరూ లేరన్నది కూడా తేల్చలేదు. గత ఐదేళ్లుగా శీను జైల్లోనే మగ్గిపోతున్నాడు. ఈ కేసులో కొద్దిరోజుల క్రితం శ్రీనివాస్ కు ఎన్ఐఏ కోర్టు గతంలో బెయిల్ ఇవ్వగా ఆ బెయిల్ ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తిరస్కరించింది. దీంతో, శ్రీనివాస్ ఐదు సంవత్సరాల నుంచి జైల్లోనే ఉంటున్నాడు. ఈ క్రమంలోనే శ్రీనివాస్ కు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరఫు న్యాయవాది తాజాగా ఎన్ఐఏ కోర్టులో మరోసారి వాదనలు వినిపించగా.. విజయవాడలోని ఎన్ఐఏ కోర్టు శ్రీనివాస్ అభ్యర్థనను తిరస్కరించింది. బెయిల్ కోసం సుప్రీంకోర్టు తలుపు తట్టాలని సూచిస్తూ తదుపరి విచారణను జూలై 11కు వాయిదా వేసింది.

అయితే, తన బెయిల్ పిటిషన్ ను కోర్టు తిరస్కరించడంతో శ్రీనివాస్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఈ కేసు విచారణలో జాప్యాన్ని నిరసిస్తూ శ్రీను జైల్లోనే నిరాహారదీక్ష చేపట్టనున్నాడట. శ్రీను జైల్లో దీక్ష చేసేందుకు సిద్ధమవుతున్నాడని ఆయన తరఫు లాయర్అబ్దుల్ సలీం కీలక వ్యాఖ్యలు చేశారు. 5 సంవత్సరాల నుంచి తన క్లయింట్ శ్రీనివాస్ జైల్లోనే మగ్గుతున్నాడని, కోర్టు అతనికి రెగ్యులర్ షెడ్యూల్ ప్రకటించాలని లాయర్ సలీం కోరారు. షెడ్యూల్ ప్రకటించకుంటే శ్రీనివాస్ నిరాహార దీక్ష చేస్తానంటున్నాడని ప్రకటించారు. మరి, ఈ వ్యవహారంపై కోర్టు ఏ విధంగా స్పందిస్తుంది? కోర్టు ఈ కేసులో అసలు దోషులు ఎవరో? ఏ ఉద్దేశ్యంతో దాడి చేశారో తేలుస్తారా? ఈలోగా శ్రీను జీవితం జైల్లోనే మగ్గిపోవాలా? లేక బెయిల్ ఇచ్చి అతనికి కొత్త జీవితాన్ని ప్రసాదిస్తారా అన్నది చూడాల్సి ఉంది.

# కైలాస దేశానికి ప్రధానిగా రంజిత



**న్యూఢిల్లీ, జూలై 7 :**

మనదేశంలో ప్రజలకు దేవుళ్ళు అన్నా, దేవుళ్ళకు సంబంధించిన ఏదైనా కూడా ఇట్లే నమ్మేస్తుంటారు.. అందుకే వీధికో గుడి దర్శనమిస్తుంది..ఈ నమ్మకాన్నే కొందరు క్యాష్ చేసుకుంటున్నారు.. అది అడ్డు పెట్టుకొని కొందరు దొంగ బాబాలు విచ్చల విడిగా డబ్బులను సంపాదిస్తున్నారు.. మరికొందరు భక్తి ముసుగులో అక్రమాలకు, దారుణాలకు ఒడిగట్టారు.. అలాంటి వారి లిస్ట్ నిత్యానంద స్వామి పేరు మొదటగా వినిపిస్తుంది.. ఈ వివాదాస్పద ఆధ్యాత్మిక గురువురుకు సంబంధించిన రాసలీలల వీడియో 2010లో వెలుగులోకి రావడంతో దేశంలో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. ఒకప్పటి హీరోయిన్ రంజితతో ఆయన ఏకాంతంగా కలిసున్న దృశ్యాలు అప్పటిలో ఎంతగా వైరల్ అయ్యాయో చూసే ఉన్నాం..అదంతా అబద్ధమని, నేను అస్సలు మగాడినే కాదని స్వామి ఒక స్టేట్ మెంట్ ఇచ్చాడు.. అయినా ఎవ్వరు నమ్మలేదు.. అయితే అప్పటి నుంచి స్వామికి ఏదోక వివాదం తెర లేపుతుంది..అత్యాచారం, కిడ్నాప్ లాంటి కేసులు ఎదుర్కొంటూ 2019లో దేశం విడిచి పారిపోయాడు. ఆపై కొన్నాళ్లకు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస దేశాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటించాడు. కానీ ఇంతవరకు ఈ కైలాస దేశం ఎక్కడుందనే స్పష్టత లేదు. తాజాగా ఈ దేశానికి తన ప్రియ శిష్యురాలు, మాజీ నటి రంజితను ప్రధానిని చేసినట్లు కోలీవుడ్ ఇండస్ట్రీలో వార్తలు వినిపిస్తున్నాయి..ఈమె 1992లో 'నాదోడి థెండ్రల్' తమిళ సినిమాతో రంగప్రవేశం చేసింది. కొంతకాలానికే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తమిళం పాటు తెలుగు, మలయాళం, కన్నడ సినిమాల్లో అగ్ర హీరోలతో కలిసి నటించింది. 1996లో ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో వచ్చిన 'మావిచిగురు' సినిమాకు ఉత్తమ సహాయనటిగా నంది అవార్డు అందుకుంది..సినిమా కేరీర్ పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకుంది..నిత్యానంద మాయలో పడటంతో 2017లో భర్తకు విడాకులిచ్చింది. నిత్యానంద ఆశ్రమానికి తన నివాసాన్ని షిఫ్ట్ చేసిన ఆమె 2013 చివర్లో ఆనందమయిగా పేరు మార్చుకుంది. రంజితతో పాటు ఆమె సోదరి కూడా భర్తకు విడాకులిచ్చి నిత్యానందతోపాటే తిరుగుతున్నారు.. మరి ఈ వార్తలో నిజమేంత ఉందో తెలియాల్సి ఉంది..

# ప్రధాని కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నాం

**రేవంత్ కు మతిస్థిమితం లేదు-మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్**

టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కుసుమ జగదీష్, వేద సాయి చంద్ అకాల మరణానికి మంత్రి కేటీఆర్ సంతాపం తెలిపారు.తరువాత అయన మాట్లాడుతూ ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న ఇద్దరు యువ నాయకులు అకాల మరణం చెందడం పట్ల కెసిఆర్ ను ఎంతగానో కలిసింది. వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకొని, వారి యోగక్షేమల కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితర 150 మందికి పైగా ప్రజాప్రతినిధుల ఒక నెల జీతం సుమారు మూడు కోట్లకు పైగా ఆ రెండు కుటుంబాలకు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఇరు కుటుంబాలకు కోటిన్నర చొప్పున అందిస్తాం. కుసుమ జగదీష్, సాయి చందు తల్లిదండ్రులను కూడా పార్టీ తరఫున ఆదుకుంటామని అన్నారు. సాయిచంద్ సతీమణి రజినీకి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. పార్టీ కార్యకర్తలకు ఎక్కడ ఇబ్బంది కలిగినా పార్టీ నాయకత్వం అండగా ఉంటుంది. పార్టీ కార్యకర్తల శ్రమ, త్యాగాల వలన పార్టీ నిర్మాణమైంది. 2014లో ప్రధాని పదవి చేపట్టిన మొదటి రోజు నుంచి ప్రధానమంత్రి తెలంగాణ వ్యతిరేకతను నింపుకున్న వ్యక్తి. తెలంగాణ పట్ల విషాన్ని నింపుకున్న ప్రధాన మంత్రికి, తెలంగాణ పట్ల ఇంత వ్యతిరేకత ఎందుకో తెలియదని అన్నారు.

గుజరాత్ లోని దహోడ్ లో 20వేల కోట్ల రూపాయలతో లోకోమోటివ్ ఫ్యాక్టరీ పెట్టుకున్నారు ప్రధానమంత్రి. కానీ రాష్ట్ర పునర విభజన హామీ అయినా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని మాత్రము మొండి



చేయి చూపించారు. కేవలం 520 కోట్ల రూపాయలతో కోచ్ రిపేర్ ఫ్యాక్టరీ కాజీపేట లో పెట్టి గుజరాత్ కు కోచ్ ఫ్యాక్టరీని తీసుకుపోయారు. తెలంగాణకు 520 కోట్ల రిపేర్ ఫ్యాక్టరీ ఇచ్చి గుజరాత్ కి 20000 కోట్ల రూపాయల ఫ్యాక్టరీ తీసుకుపోయిన విషయాన్ని తెలంగాణ ప్రజలు గుర్తిస్తారు. ప్రధానమంత్రి బూటకపు మాటలు నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరు.

ఇదే వరంగల్ జిల్లాకు ట్రైబల్ యూనివర్సిటీ హామీని ఇప్పటి దాకా నెరవేర్చని ప్రధానమంత్రి ఏ మొహం పెట్టుకొని వరంగల్ కు వస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో బయ్యారంలో ఉక్కు కర్మాగారం పెడతామని చెప్పిన ప్రధానమంత్రి ఆ హామీని నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని వస్తున్నారు. తొమ్మిదేళ్లపాటు కాలయాపన చేసిన ప్రధానమంత్రి ఇప్పుడు తెలంగాణకు 520 కోట్ల రూపాయలతో బిచ్చం వేసినట్లు వస్తున్నారు. తల్లిని చంపి బిడ్డను వేరు చేసినారు అన్న ప్రధానమంత్రిని తెలంగాణ ప్రజలు నమ్మరు. మతం పేరిట ప్రజల మధ్య చిచ్చుపెట్టిన ప్రధానమంత్రిని తెలంగాణ ప్రజలు ఎవరు నమ్మరు. ప్రధాని పర్యటనను పూర్తిగా బహిష్కరిస్తున్నాం, ఎవరము హాజరుకామని అన్నారు.

ధరణి విదేశీ చేతిలో ఉందన్న రేవంత్ రెడ్డి గుర్తించాల్సిన మాట. కాంగ్రెస్ పార్టీ కూడా విదేశీ చేతుల్లోనే ఉంది. రేవంత్ రెడ్డి నోట్లోన్చి వేలకోట్ల మాట తప్ప ఇంకో మాట రాదు. ఆయనకు మతిస్థిమితం లేదు. ఇది సెక్రటేరియట్ కింద వేల కోట్లు ఉన్నాయని చేసిన పిచ్చి ఆరోపణలు అందరికీ గుర్తుంది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బిజెపి పైన ఒక మాట ఎందుకు మాట్లాడడు. మోడీని బిజెపిని ఒక మాట అనకుండా రేవంత్ రెడ్డి కాపాడుతున్నాడు. అందుకే గాంధీ భవన్లో గాడ్సే దూరిండు అని మేము చెప్పామని అన్నారు. రేవంత్ రెడ్డి 100% ఆర్ఎస్ఎస్ మనిషి, బిజెపి మనిషి. మోడీని పల్లెత్తు మాట అనకుండా కాపాడుతున్న వ్యక్తి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డినే. రేవంత్ రెడ్డి దగ్గర ఏదైనా ఆధారాలు ఉంటే కేంద్ర ప్రభుత్వ సంస్థలకు సైతం అందించి విచారణ చేయించుకోవచ్చు. ధరణి ద్వారా జరిగిన లబ్ధిని మేము కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూడా ప్రజలకు చెప్తం. ఈ అంశాన్ని ప్రజలే తేల్చాలని కోరుతాం. సమాచార హక్కు చట్టం ద్వారా అడ్డగోలుగా డబ్బులు సంపాదించిన రేవంత్ రెడ్డి... ఈరోజు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ అయితే ఓర్వలేక పోతున్నారు. ఆయన భూ దందాలు ధరణి ద్వారా సాధ్యమవుతలేదని ఆయన అక్కసని వ్యాఖ్యానించారు.

# సీఎం కేసీఆర్ నియోజక వర్గంలో దళితులపై వివక్ష

**టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి**

**హైదరాబాద్**

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలంలోని తిమ్మాపూర్ లో దళితులపై ఇంత ఘోరం జరుగుతుంటే ప్రభుత్వం ఏమి చేస్తుందని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి ప్రశ్నించారు. చట్టాలు ఏమి చేస్తున్నాయి.. దళిత బంధు అంటూ దళితులను మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్న కేసీఆర్. తన నియోజక వర్గంలో దళితులను దశాబ్ది ఉత్సవాల్లో సహపంక్తి బోజనాలకు రానివ్వకపోతే ఏమి చేశారు. కనీసం అందరితోపాటు కటింగ్స్ కూడా రానివ్వకపోవడం ఎంత దారుణమని అన్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో దళితులపై అరాచకాలు జరిగితే వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకునేది. దాంతో అప్పట్లో దళిత, గిరిజన, నిమ్న వర్గాలు చాలా సంతోషంగా ఉన్నాయి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.. దళితుల పట్ల తీవ్ర వివక్ష కొనసాగుతుంది. తిమ్మాపూర్ లో జరిగిన సంఘటనపై ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణ జరపాలి. ఎస్సి కమిషన్ వెంటనే రంగంలోకి దిగి తగిన విచారం చేసి దోషులకు శిక్ష వేసి బాధితులకు భరోసా కల్పించాలని అయన అన్నారు.

# కనిగిరిలో జగనన్న సురక్ష కార్యక్రమం

**ఒంగోలు**

జగనన్న సురక్ష కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఉచితంగా సర్టిఫికెట్లు ఇవ్వడం అభినందనీయమని మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి లోని పదవ సచివాలయం లో జగనన్న సురక్షకార్యక్రమమును కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అన్ని పథకాలు ప్రజలకు సకాలంలో అందుతున్నాయా లేదా తెలుసుకునెందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు సురక్ష పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు..వార్డులో ప్రతి ఇంటిలో రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 90 శాతం కుటుంబాలకు లబ్ది చేకూరేలా పలు పదకాలను ప్రవేశ పెట్టడం సంతోషమని అన్నారు. అదేవిధంగా కనిగిరి ప్రాంత ప్రజలకు చిరకాల స్వప్నమైన వెలుగొండ ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేసి ప్రజలకు నీరు అందించాలని ముఖ్యమంత్రి జగన్ ను కోరుతున్నన్నారు కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్, వాలంటీర్లు సచివాలయం సిబ్బంది,గృహ సారథులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బర్డ్‌లో నెలకు 25 కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలకు ప్రణాళికలు

**- రెండు రోజుల్లో 10 మంది పిల్లలకు**

**విజయవంతంగా సర్జరీలు**

**- టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి**

**తిరుపతి, జూలై 07**

వినికిడి లోపంతో బాధ పడుతున్న చిన్నారులకు బర్డ్ ఆసుపత్రిలో రాబోయే రోజుల్లో నెలకు 25 కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు ఉచితంగా నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. తిరుపతిలోని బర్డ్ ఆసుపత్రిలో శుక్రవారం కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేసుకున్న పిల్లలతో చైర్మన్ మాట్లాడారు. అనంతరం ఈవో ఎవి.ధర్మారెడ్డి, జేఈవో సదా భార్గవి, ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లె రెడ్డెప్పరెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.వినికిడి లోపంతో బాధపడుతున్నవారికి శ్రీవారి ఆశీస్సులతో కొత్త జీవితం ప్రసాదించాలనే సదాశయంతో గత ఏడాది మేలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి బర్డ్‌లో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. మొదట నెలకు ఒక సర్జరీతో ప్రారంభమైన ఈ ప్రయత్నం తరువాత నెలకు మూడు దాకా చేసే స్థాయికి చేరుకుందన్నారు. ఆతరువాత స్వామివారి ఆశీస్సులు, వైద్యుల కృషితో కొద్ది కాలంలోనే నెలకు 10 సర్జరీలు చేసే స్థాయికి



చేరుకుందని వివరించారు. ఇందులో భాగంగానే రెండు రోజుల్లో 10 మంది పిల్లలకు సర్జరీలు చేసి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించినట్టు చెప్పారు. హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఈసి వినయ్ కుమార్, డాక్టర్ రాంబాబు నేతృత్వంలో ఈ సర్జరీలు నిర్వహించారన్నారు. రూ.7 లక్షల నుండి రూ.14 లక్షల వరకు ఖర్చయ్యే ఈ ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తున్నట్టు తెలియజేశారు. టీటీడీ నిర్వహిస్తున్న శ్రవణం ప్రాజెక్టులో సుమారు 120 మంది పిల్లలు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ కోసం పేర్లు నమోదు చేసుకున్నారని, దశలవారీగా వీరందరితో పాటు ఇతరులకు కూడా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా, గత ఏడాది మేలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి స్మైల్ ట్రైన్ సంస్థ సహకారంతో బర్డ్‌లో ఉచితంగా గ్రహణమొర్రి సర్జరీలు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. ఇప్పటివరకు 48 మందికి విజయవంతంగా ఈ సర్జరీలు చేశారని, రాబోయే రోజుల్లో మరిన్ని సర్జరీలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని వెల్లడించారు.

## చిరుత దాడిలో రెండు మేకలు మృతి

**ఒంగోలు**

ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం దిగువమెట్ట తండాలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. దిగువ మెట్ట తండా గ్రామంలోకి ప్రవేశించిన చిరుత మేకల గుంపు పై దాడి చేసి రెండు మేకలను చంపితినింది. మరి కొన్ని మేకలు చిరుతపులి దాడిలో గాయపడ్డాయి. అర్ధరాత్రి సమయంలో చిరుత పులి గ్రామ పరిసర ప్రాంతాలలో తిరిగినట్లుగా స్థానికులు చెబుతున్నారు. అటవీశాఖ అధికారులు కూడా చిరుత పులి సంచారాన్ని ధ్రువీకరించారు. చిరుత పులి పాధ ముద్రలను కూడా గుర్తించారు. చిరుత పులి సంచారంతో స్థానిక ప్రజలు తీవ్ర భయా నీదోళన కు గురవుతున్నారు.. స్థానికంగా నల్లమల అటవీ ప్రాంతం ఉండడంతో చిరుత పులి ఆహారం కోసం గ్రామాలలోకి వచ్చినట్లు అటవీశాఖ అధికారులు తెలుపుతున్నారు.

## వివాహిత బలవన్మరణం

**నెల్లూరు**

నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని పిచ్చిరెడ్డి తోపులో చిల్లకూరు సునీల్ అతని భార్య నయనశ్రీ కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి నయనశ్రీ తను ఉంటున్న. నివాసంలోనే ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న నాయుడుపేట ఎస్సైచ్చో నరసింహారావు, ఎస్సై వేణుగోపాల్ ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె భర్త సునీల్ కుమార్ వద్ద నుండి ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నారు

## అక్రమాలకు పాల్పడలేదు

## ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి

**మార్కాపురం**

తమ కుటుంబం ఎటువంటి అక్రమాలకు పాల్పడలేదనిమార్కాపురం వైసీపీ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు లో కలెక్టర్ ని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ వందల వేల ఎకరాలు కబ్జాలు చేశామని కొంత మంది ఆరోపిస్తున్నారని అన్నారు. మా కుటుంబం 50 సంత్సరాల నుండి రాజకీయాల్లో ఉందన్నారు. మా కుటుంబంపై చేస్తున్న ఆరోపణలపై విచారణ చేయాలని కలెక్టర్ ని కోరానని వెల్లడించారు. ఒక్క సెంటు భూమి ఎక్కడైనా మా కుటుంబ సభ్యులు తీసుకుంటే...నేనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తానని బహిరంగ సవాల్ విసిరారు. మార్కాపురంలో ప్రశాంత వాతావరణాన్ని కదలించడానికి కొన్ని శక్తులు పని చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీ అధిష్టానం అన్ని చూస్తుందని, తగిన విధంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

**విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం మక్కపేట పెద్ద కాలువ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.మక్కపేట నుండి చిల్లకల్లు వైపు వస్తున్న లారీ ముందుగా ఉన్న స్కూటీని ఢీకొట్టింది. ఘటనలో దంపతులు సంఘటన స్థలంలో మృతి చెందారు.సంఘటన జరిగిన స్థలం హృదయ విదారకంగా మారింది.పాప ఎలాంటి గాయాలు లేకుండా మృత్యుంజయురాలుగా మిగిలిపోయింది.పాపను సమీపంలోని వారు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించరు.మృతులు ఖమ్మం జిల్లా మధిర కు చెందిన రాధాకృష్ణ లీలరాణి దంపతులుగా పోలీసులు గుర్తించారు.

## విశాఖలో మత్తు ఇంజక్షన్ల కలకలం

**విశాఖపట్నం**

విశాఖపట్నంలో మత్తు ఇంజక్షన్లు కలకలం రేపాయి. ఆన్లైన్లో మత్తు ఇంజక్షన్ ల దందా గుట్టు రట్టయింది. ఆన్లైన్లో మత్తు ఇంజక్షన్లు సరఫరా చేస్తున్న ముఠాను పోలీసులు గుర్తించారు. కళ్యాణ్ అనే వ్యక్తిని, మరో ముగ్గరిని అదుపులో తీసుకున్నారు. వంద రూపాయలకు కొని 250 రూపాయలకు అమ్ముతున్నట్లుగా గుర్తించారు. మత్తు ఇంజక్షన్ లను అహ్మదాబాద్ నుంచి విశాఖకు తరలిస్తున్నాట్లు సమాచారం.

## పిస్టోల్తో కాల్చుకుని డిఐజీ ఆత్మహత్య

**చెన్నై**



తమిళనాడు కోయంబత్తూర్ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిఐజీ) విజయ్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నారు. శు క్రవారం తెల్లవారుజాము న తన ఇంట్లో సర్వీస్ పిస్టోల్తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఉదయం అయన వాకింగ్ వెళ్లి తిరిగి వచ్చిన తరువాత ఘటన జరిగింది. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకుగాను ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసారు. సీనియర్ పోలీసు అధికారులు ఆసుపత్రిలో అయన మృతదేహాన్ని పరిశీలించారు. 2009 ఐసీఎస్ బ్యాచ్ కు చెందిన విజయ్ కుమార్ ఈ యేడాది జనవరి మాసంలో కోయంబత్తూరు డిఐజీగా వచ్చారు. అంతకుమందు చెన్నైఅన్నానగర్ లో పనిచేసారు. గతంలో అయన కాంచీపురం ఎస్పీగా, కడలూర్, నాగపట్టినం, తిరువారూర్ లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా పనిచేశారు.విజయ్ కుమార్ మృతిపట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సంతాపం వెలిబుచ్చారు. పోలీసు శాఖకు విజయకుమార్ చేసిన సేవలను అయన గుర్తు చేసారు.

# డిగ్రీ క్లాసులపై ఇంకా మీమాంస

**విజయవాడ, జూలై 7 :**

ఏపీలో డిగ్రీ కాలేజీ అడ్మిషన్ కౌన్సిలింగ్ మళ్లీ వాయిదా పడింది. ఫీజులు ఖరారు కాకపోవడం, దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పడిపోవడంతో కౌన్సిలింగ్ తేదీలను రెండోసారి వాయిదా వేశారు.ఏపీలో డిగ్రీ కాలేజీ కోర్సుల్లో అడ్మిషన్ కౌన్సెలింగ్ మళ్లీ వాయిదా పడింది. ఫీజులు ఖరారు కాకపోవడంతో పాటు ఖాళీలకు తగ్గట్టుగా దరఖాస్తులు రాకపోవడంతో కౌన్సిలింగ్ తేదీలను మరోసారి వాయిదా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ కోర్సుల్లో 3.5లక్షల సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో ప్రవేశాల కోసం 1.25 లక్షల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి.డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్ దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పడిపోవడంతో కౌన్సెలింగ్ గడువును ఉన్నత విద్యామండలి మరోసారి వాయిదా వేసింది. మొదటి షెడ్యూ ల్ గడువు పొడిగించిన ఉన్నత విద్యా మండలి మళ్లీ దానిని పొడిగించింది. తొలి షెడ్యూల్ ప్రకారం జూన్ 26 నుంచి విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసుకోవాల్సి ఉందిపలు కారణాలతో ఉన్నత విద్యామండలి గతంలో ఒకసారి దీనిని పొడిగిం చింది. పొడిగించిన గడువు జులై 6వ తేదీ గురువారంతో ముగుస్తుంది. మళ్లీ దీనిని 12వ తేదీ వరకు పెంచారు. 12 వరకు విద్యార్థులు దరఖాస్తు చేసు కోవచ్చని, 15 నుంచి 19 తేదీల మధ్య వెబ్ ఆప్షన్లు ఇవ్వా లని పేర్కొంది. 24న సీట్ల కేటాయింపు జరుగుతుందని, అదే రోజు తరగతులు ప్రారంభమవుతాయని తెలిపింది. పరి పాలనా కారణాలతో గడువు పొడిగించినట్లు తెలిపింది.డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లకు దర ఖాస్తుల సంఖ్య భారీగా పడిపోవడం ఒకటైతే, ఇప్పటికీ కోర్సులు ఫీజులు నిర్ణయించకపోవడం మరో కారణంగా చెబుతున్నారు. డిగ్రీ ఫీజులపై ఉన్నత విద్యా కమిషన్ నెల కిందటే ప్రతిపాదనలు పంపినా , దానిపై ప్రభుత్వం ఇప్పటి ఉత్తర్వులు జారీ చేయలేదు.విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఎంపిక చేసుకునే సమయానికి ఏ కాలేజీలో, ఏ కోర్సుకు ఎంత ఫీజు అనేది చూపించాల్సి ఉంటుంది. ప్రభుత్వం కాలేజీ ఫీజులను తేల్చకపోవడంతో కౌన్సెలింగ్ వాయిదా పడుతోంది. మరోవైపు డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లకు ఆశించిన స్థాయిలో రాని దరఖాస్తులు రాలేదు. 3.5 లక్షల డిగ్రీ సీట్లు అందుబాటులో ఉంటే లక్షా 25వేల మంది విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. మొదటి షెడ్యూలు నాటికి కేవలం 80 వేల మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఈ గడువును పొడిగించడంతో మరో 45వేల మంది మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పుడు మళ్లీ గడువు పొడిగిం చడంతో ఇంకా కొత్త దరఖాస్తులు వస్తాయని ఉన్నత విద్యామండలి ఎదురుచూస్తోంది.ఈ ఏడాది ఇంజనీరింగ్ కంటే ముందే డిగ్రీ షెడ్యూలు ఇవ్వడంతో ఇంజనీరింగ్ కోర్సులకు వెళ్లే ఆలోచన ఉన్నవారు కూడా డిగ్రీకి దరఖాస్తు చేసుకు న్నారు. ఇంజనీరింగ్ లో మంచి సీటు రాకపోతేనే వారు డిగ్రీలో చేరతారు. సింగిల్ మేజర్ విధానంపై కసరత్తు చేస్తున్న ఉన్నత విద్యామండలి అధికారికి అదనపు బాధ్యతలు అప్పగించడం కూడా దరఖాస్తులు పడిపోవడానికి కారణమని చెబుతున్నారు.ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ రామ్మోహనరావుకు కృష్ణా వర్సిటీ వీసీగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో రెండు పదవుల్లో పనిచేయాల్సి వస్తోంది. రెండురోజులు మండలిలో, రెండు రోజులు యూనివర్సిటీలో ఉంటున్నారు. రెండు పదవుల్లో కొనసాగడంతో ఇబ్బందులు తలెత్తుతున్నట్లు చెబుతున్నారు

# మ్యానిఫెస్టో కోసం కసరత్తు

**విజయవాడ :**



వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు దాదాపు 9 నెలల ముందు తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో పార్ట్-1ని విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు.. దసరా పండుగ నాటికి మేనిఫెస్టోలోని పార్ట్-2ని విడుదల చేసి రాజకీయ ప్రత్యర్థులను ఆశ్చర్యానికి గురిచేస్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సారి ఎలాగైనా అధికారం చేపట్టాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే మరోసారి మేనిఫోస్టోతో మాయ చేయబోతున్నారు. పార్ట్-1లో చంద్రబాబు అనేక వర్గాల ప్రజలను ఆకర్షించడానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి యొక్క నవరత్నాల కంటే మెరుగైన సంక్షేమ పథకాలను ఆయన పేర్కొన్నారు.కానీ పార్ట్- 2 నిజంగా ఆశ్చర్యాన్ని కలిగించేదిగా ఉంటుందని, ఇది పూర్తిగా అభివృద్ధి కేంద్రీకృతమై ఉంటుందని సమాచారం. ఉపాధిని సృష్టించే, రాష్ట్ర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే పథకాలను ప్రకటించడంతో పాటు.. చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అనేక కార్యక్రమాలతో ముందుకు వస్తారని టీడీపీ వర్గాలు అంటున్నాయి. "వైఎస్ జగన్ యొక్క మేనిఫెస్టో పూర్తిగా ప్రత్యక్ష ప్రయోజన బదిలీ పథకాలతో సహా వివిధ పథకాల ద్వారా ప్రజలకు డబ్బు పంపిణీ చేయడమే లక్ష్యంగా ఉంది. అయితే టీడీపీ మేనిఫెస్టో అభివృద్ధి, సంక్షేమం కలయికగా ఉంటుంది" అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.సంక్షేమ పథకాలను అమలు చేయడంలో రాష్ట్రాన్ని దివాళా తీయాల్సిన అవసరం లేదని, అప్పుల భారం మోపాల్సిన అవసరం లేదని, అయితే అది రాష్ట్రంలో సంపదను సృష్టించడం ద్వారానే సాధ్యమవుతుందని టీడీపీ చెప్పాల నుకుంటోంది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో తన హయాంలో పెట్టుబడులను ఆకర్షిం చడం, ఉద్యోగా వకాశాలు కల్పించడం, ఆర్థికాభివృద్ధికి ఆజ్యం పోయడం ద్వారా సంపదను ఎలా సృష్టించవచ్చో చంద్ర బాబు ప్రజలకు వివరిస్తారని, ఆంధ్ర ప్రదేశ్లో విస్తారమైన వనరులు ఉన్నాయి, వాటిని సక్రమంగా వినియోగించుకుంటే భారీ సంపదను ఉత్పత్తి అవుతుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి

# 8, 9 తేదీల్లో మానసిక వైద్య నిపుణుల రాష్ట్ర సదస్సు

## - డాక్టర్ కర్రి రామారెడ్డి

**రాజమండ్రి**



జులై 8, 9 తేదీల్లో మానసిక వైద్య నిపుణుల రాష్ట్ర సదస్సు రాజమండ్రి మంజీరా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జరుగుతుందని ప్రముఖ మానసిక వైద్యులు, మానస హాస్పిటల్ అధినేత, సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ కర్రి రామారెడ్డి తెలిపారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో భారతీయ మానసిక వైద్య నిపుణుల సంఘం ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ తో కలిసి విలే కరుల తో మాట్లాడుతూ ఈ 43 వ వార్షిక సదస్సు లో రికార్డ్ స్థాయిలో 450 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని అన్నారు.

శనివారం ఉదయం జరిగే ప్రారంభ సదస్సులో రాష్ట్ర వైద్య విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ డివిఎస్ఎల్ నరసింహం, వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ వి .రాధికా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. మానసిక వైద్య విభాగం పునర్జీవం - దుష్ప్రచారాల తొలగింపు ప్రధాన ధ్యేయంతో ఈ సదస్సులో చర్చలు జరుగుతాయి. అంతేకాకుండా మానసిక సమస్యలు మనో ప్రవృత్తి వంటి అంశాలపై వేదం పురాణాలు ఇతిహాసాలు ఏమని ప్రవచించాయో ప్లీజ్ రిప్లై తెలియచెప్పే వినూత్న చర్చకు తెర తీస్తున్నామన్నారు. మహా మహోపాధ్యాయ డాక్టర్ శలాక రఘునాథ శర్మ, మహా మహోపాధ్యాయ విశ్వనాథ గోపాలకృష్ణ ఉటంకించే సనాతన మనో ధర్మ సూత్రాలకు డాక్టర్ రామారెడ్డి ఆధునిక సమన్వయం చేస్తారు. డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ మానసిక సమస్యలపై అందుబాటులోకి వచ్చిన వైద్య పరిజ్ఞానాన్ని సామాన్యుడికి అర్థమయ్యే రీతిలో తమ ప్రసంగాల ద్వారా చేరువ చేయడంలో డాక్టర్ రామారెడ్డి పెరొందారని అన్నారు. సమాజంలో నూటికి 70 శాతం మంది రకరకాల మానసిక సమస్యలు, ఒత్తిళ్ళతో సతమతమవుతున్నారన్నారు. సామాజిక సంకోచాల కారణంగా చాలామంది మానసిక వైద్యులను సంప్రదించకుండా వెనుకంజ వేస్తున్నారని, ఆయితే నిజానికి 400 రకాల మానసిక సమస్యల్లో పిచ్చి అనేది ఒకే ఒకటి మాత్రమేనని డాక్టర్ ప్రభాకర్ వివరించారు. మనోవ్యాధికి మందు లేదన్న పాత నానుడి నుంచి బయటపడి అన్ని రకాల మానసిక సమస్యలను ఆధునిక వైద్యం ద్వారా నివారించుకోవచ్చు నన్న సత్యాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. సదస్సు నిర్వహణ కమిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం విజయ గోపాల్, డాక్టర్ ఆర్ కిషోర్ కుమార్, డాక్టర్ కర్రి మానస ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుడు అరెస్ట్

**తిరుపతి**

వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని లోని బంగారుపేట ఎంపీపీ పాఠశాల టీచర్ వెంకటేశ్వర్లు రెండో తరగతి బాలిక(7)పై లైంగిక వేధింపులు గురిచేసిన సంగతి తెలిసిందే. తాజాగా అదే పాఠశాలలోని మరో టీచర్ లక్ష్మీనారాయణ కూడా ఇదే పని చేయడంతో తల్లిండ్రండులు శుక్రవారం చితకబాదారు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఒకే పాఠశాలలో ఇద్దరు టీచర్లు ఇలా చేయడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. పాఠశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది.

## ఓల్డ్ సిటీ లో బోనాలు షురూ

**హైదరాబాద్**

హైదరాబాద్ పాత బస్తీలో బోనాలు ప్రారంభమయ్యాయి. లాల్ దర్వాజలోని సింహవాహిని మహంకాళీ అమ్మవారి శిఖర పూజా , ధ్వజారోహనం తో పాత బస్తి లో బోనాల సందడి మొదలయింది. శుక్రవారం జరిగిన శిఖర పూజ లో హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ వెంకన్న,సౌత్ జూన్ డిసిపి సాయి చేతన్య తదితరులు పాల్గోన్నారు. ఓల్డ్ సిటీ లో జూలై 16న బోనాలు, జూలై 17 న భవిష్యవాణి ( రంగం ) కార్యక్రమం జరుగుతాయి. సీనీ సివి ఆనంద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆనవాయితీగా శిఖర పూజలో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఓల్డ్ సిటీ బోనాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని అన్నారు.

## ప్రజల సౌకర్యార్థమే వార్డ్ ఆఫీసులు

**హైదరాబాద్**

(
పజల సౌకర్యార్థమే వార్డు కార్యాలయాలను ఏర్పాటు చేసామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు అయన అమీర్ పేట డివిజన్ శ్రీరాం నగర్ లో పర్యటించారు. మంత్రి మాట్లాడుతూ ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన. అన్ని శాఖల అధికారులు వార్డ్ ఆఫీస్ లో అందుబాటులో ఉంటారు. సమస్యల పరిష్కారం కోసం వార్డ్ ఆఫీస్ సేవలను వినియోగించుకోవాలి. 50, 60 సంవత్సరాలలో జరగని అభివృద్ధి 9 సంవత్సరాలలో జరిగాయి. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని అన్నారు.

## హారన్ కొట్టినందుకు హతమార్చారు

**ఖమ్మం**



ఖమ్మం నగరంలోని పంపింగ్ వెల్ రోడ్ లో దారుణం చోటు చేసుకుంది. బైక్ హారన్ సౌండ్ విషయంలో జరిగిన ఘర్షణ లో సాయి పవన్ అనే యువకుడు మృతి చెందాడు. గురువారం అర్ధరాత్రి సమయంలో పవన్ సాయి బైక్ పై వెళ్తూ ఆ సమయంలో హారన్ కొట్టడంతో మద్యం మత్తులో ఉన్న అఖిల్, అశోక్ అనే యువకులు సాయి పవన్ ను ఆపి ఘర్షణకు దిగారు. మత్తులో ఉన్న యువకులు విచక్షణను కోల్పోయి చాకుతో పవన్ సాయి పై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో పవన్ సాయి మృతి చెందగా మరో యువకుడుకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోటి తలంబ్రాల బియ్యం

## విత్తనాలకు ప్రత్యేక పూజలు

**భద్రాచలం**

కోటి తలంబ్రాలు బియ్యం వరి పంట విత్తనాలకు భద్రాద్రి రామయ్య సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిఏటా శ్రీరామనవమికి పెద్ద ఎత్తున కోటి తలంబ్రాల బియ్యాన్ని శ్రీకృష్ణ చైతన్య సంఘం సమర్పిస్తోంది. గత 13 ఏళ్లుగా రాములోరి కళ్యాణానికి కోటి తలంబ్రాలు తూర్పు గోదావరి జిల్లాకు చెందిన శ్రీకృష్ణ చైతన్య సంఘం సమర్పిస్తోంది. ఈ ఏడాది కూడా కోటి తలంబ్రాల బియ్యం వరి విత్తనాలకు భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామివారి సన్నిధిలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విద్యుత్ షాక్ తో లైన్ మాన్ మృతి

**విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గుంటపల్లి కాజీపేట లైన్ మాన్ రాయల తిలక్ (27) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. గురువారం రాత్రి 10 గంటల సమయంలో సంఘటన జరిగింది. మృతుడికి రెండు సంవత్సరాల క్రితం వివాహం కాగా ఏడాదిన్నర బాబు ఉన్నాడు. విజయవాడ రామరపాడు కొత్త ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఆసుపత్రి మార్చురీ ముందు ఆందోళన చేసారు.సంవత్సరం క్రితమే మృతుడికి పర్మినెంట్ కాగా జీవో రాలేదని విద్యుత్ శాఖ అధికారులు అంటున్నారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు కదలమంటున్నారు.

# నల్గొండ కాంగ్రెస్ లో గ్రూపుల గోల

**నల్గొండ :**

భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గడిచిన నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ప్రాతినిధ్యంలేదు. కాంగ్రెస్ తరపున గెలిచి అసెంబ్లీలో అధ్యక్షా? అనేవారు లేకపోవడంతో ఈసారి ఎలాగైనా భువనగిరి కోట మీద మూడు రంగుల జెండా ఎగరేయాలని పట్టుదలగా ఉన్నారట స్థానిక నాయకులు. ఈ క్రమంలోనే డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈసారి పోటీకి సిద్ధమవుతున్నారు. హాత్ సే హాత్ జోడో యాత్ర, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్రతో పాటు రీజినల్ రింగ్ రోడ్డు బాధితులు, రాయగిరి రైతుల పక్షాన పోరాటం, బస్వాపురం భూ నిర్వాసితుల తరుపున నిలబడటం లాంటి కార్యక్రమాలతో ఉనికి చాటుకునే ప్రయత్నాల్లో ఉన్నారాయన. లోకల్ కేడర్ మధ్య కూడా పెద్దగా విభేదాల్లేవన్న ప్రచారం ఇన్నాళ్ళు జరిగింది. కానీ? అసెంబ్లీ ఎన్నికల ముంగిట్లో సీన్ మారుతున్నట్టు కనిపిస్తోందంటున్నాయి పార్టీ వర్గాలు. గ్రూపు రాజకీయాలు పెరిగి రచ్చ మొదలైందని చెబుతున్నాయి స్థానిక పరిస్థితులు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు కొందరు అనిల్ కుమార్ రెడ్డికి వ్యతిరేకంగా పనిచేశారట. ఇప్పుడు కూడా వాళ్ళే యాక్టివ్ అవుతున్నట్టు చెబుతున్నారు. నియోజకవర్గానికి చెందిన టీపీసీసీ సెక్రటరీ ప్రమోద్, మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్‌తో పాటు మరికొందరు గ్రూపుగా ఏర్పడి వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా దశాబ్ది దగా కార్యక్రమాన్ని కూడా డీసీసీ అధ్యక్షుడితో కలిసి కాకుండా? భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫ్లెక్సీతో మరోచోట నిర్వహించారు సదరు నాయకులు. అక్కడితో ఆగకుండా ఘట్ కేసర్‌లో రహస్యంగా సమావేశమైనట్టు తెలిసింది. భువనగిరి కాంగ్రెస్‌లో పెద్దగా విభేదాలు లేవనుకుంటున్న సమయంలో ఇలా గ్రూప్ రాజకీయాలు యాక్టివ్‌గా జరగడంపై కేడర్‌లో గందరగోళం పెరుగుతోందట. ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచనలతోనే గ్రూపుల గోల మొదలయిందని నియోజకవర్గ ముఖ్య నాయకులు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. డీసీసీ అధ్యక్షుడికి వ్యతిరేకంగా కోమటిరెడ్డే ఓ వర్గాన్ని పోషిస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్‌కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యేపై అసంతృప్తి పెరగడం, రీజినల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితుల ఆక్రోశం వంటి పరిణామాలను సొమ్ము చేసుకుని పార్టీని పటిష్టం చేసుకోవాల్సిన సమయంలో ఇలా కొట్లాడుకుంటే? ఈసారి కూడా భువనగిరిని ప్రత్యర్థులకు వదిలేసుకోవడం తప్ప చేయగలిగేది ఏమీ ఉండదంటున్నారు ద్వితీయ శ్రేణి నాయకులు. ఇప్పుడిప్పుడే బలోపేతం అవుతున్నామని అనుకుంటున్న సమయంలో? ఈ గ్రూపుల గోల దారుణంగా దెబ్బతీస్తుందన్న ఆందోళన వారిలో కనిపిస్తోందట. పార్టీ అధినాయకత్వం వెంటనే జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దకుంటే? మరోసారి ఈ సీటు మీద ఆశలు వదిలేసుకోవాల్సిందేనన్నది లోకల్ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయం. గాంధీభవన్ దీన్నెలా డీల్ చేస్తుందో చూడాలి.

# ప్రతి వ్యక్తినీ సంపూర్ణ ఆరోగ్యవంతునిగా చూడటమే సీఎం లక్ష్యం

**ఆమదాలవలస**

రాష్ట్రంలో ప్రతి సగటు పౌరుడు ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమతమని సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మెట్టెక్కివలసలో రూ. 1.03 కోట్ల అంచనాలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం, విద్య, సంక్షేమం, వ్యవసాయం 4 రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గ్రామాల్లో వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తక్షణ ప్రాథమిక వైద్యం వీటిల్లో లభిస్తున్నాయన్నారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా ప్రతి గ్రామంలో మొబైల్ వైద్యం కల్పించిన ఘనత వైసీపీ సర్కార్ కే దక్కిందన్నారు. వీటి ద్వారా పలు వ్యాధులకు సంబంధించిన నిపుణులు వైద్య సేవలుఅందిస్తున్నారన్నారు. వ్యాధులను గుర్తించడం, వాటికి సరైన పద్ధతిలో వైద్యాన్ని అందించడం లక్ష్యంగా రోగ నివారణకు ఖరీదైన మందులు అందివ్వటం జరుగుతుందన్నారు. వైద్యరంగంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 108,104, ఆరోగ్యశ్రీ వంటివి అట్టడుగు వర్గాల ప్రజానీకానికి బాసటగా నిలిచాయన్నారు. తండ్రి యొక్క ఆశయాలను తనయుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్నారన్నారు. కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాలలలో ఓపి పెరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఏర్పాటుకు ముఖ్యమంత్రి సంకల్పించారన్నారు. ఈ మేరకు వీటిని నిర్మాణానికి అవసరమయ్యే పాలనపరమైన అనుమతులు సాధించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా బుధవారం న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి అనుమతులు మంజూరుకు చొరవ తీసుకోవాలని విన్నవించినట్లు తెలిపారు. తన నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో విద్య, వైద్యం కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. అణగారిన వర్గాల ప్రజానీకానికి అందుబాటులో ఉండే విధంగా పీహెచ్సీలు, సిహెచ్సిలు ఏర్పాటుకు చర్యలు చేపట్టానన్నారు. వీటిలో కొన్నింటిని అప్గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో అన్ని రకాల వైద్య సేవలు కల్పించేందుకు చొరవ చూపాలని వైద్యులను సూచించారు. ఓపిని పెంచాలని కోరారు. పరిసర ప్రజానీకం వీటిలో వైద్య సేవలను విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్ డి ఓ బొడ్డేపల్లి శాంతి, డిప్యూటీ డి యం ఉ హెచ్ ఓ అనురాధ, మున్సిపల్ కమిషనర్ రవి సుధాకర్, ఈ ఓ సుగునకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వైస్ ఫ్లోర్ లీడర్ అల్లం శెట్టి ఉమామహేశ్వరరావు, దుంపల శ్యామల రావు, బొడ్డేపల్లి అజంతా కుమారి, జె కె వెంక బాబు, పోదిలాపు తిరుపతి రావు, సాదు చిరంజీవి, సువ్వారి వెంకట రమణ, కుప్పిలి సత్యనారాయణ, బొడ్డేపల్లి రాజు, పొడుగు శ్రీను, పొన్నాడ చిన్నారావు, బొడ్డేపల్లి రవి, విజయ్, మామిడి రమేష్ కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమోలు భూ పోరాటాన్ని ఉధృతం చేస్తాం

**రాజమహేంద్రవరం జులై 7**




గోపాలపురం మండలం భీమోలు గ్రామపంచాయతీలో పట్టాదారులకు ఉండవలసిన భూ హక్కును కొంతమంది భూస్వాములు కౌలుదారులు పేరుతో అనేక అడ్డంకులు సృష్టిస్తున్నారని దీనిని అడ్డుకుంటామని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం నాయకత్వంలో పెద్ద ఎత్తున భూపారాటం నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పిలుపునిచ్చారు శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వద్ద తూర్పుగోదావరి జిల్లాలో గ్రామీణ సమస్యలపై సిపిఐ బికేఎంయు నాయకత్వంలో ప్రదర్శన కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించబడింది ఈ ధర్నాను ఉద్దేశించి ముందుగా జల్లి విల్సన్ మాట్లాడుతూ కమ్యూనిస్టులు పోరాట ఫలితంగా భూసంస్కర్లను 1973లో అప్పటి ప్రభుత్వం అమలు చేసిందని దాని ఫలితంగా భీమోలు గ్రామంలో 135 మందికి రెండు ఎకరాలు చొప్పున భూమిని పేదలకు పంచి పెట్టారని కానీ కొంతమంది భూస్వాములు భూమిని పేదలకు దక్కకుండా కోర్టులకు వెళు న్నారని ఇది సరైన కాదని ఆయన అన్నారు భూమి పేదలకు ప్రభుత్వం పంపిణీ చేసింది కాబట్టి ప్రభుత్వమే సుప్రీంకోర్టుకు హైకోర్టుకు వెళ్లాలని జల్లి విల్సన్ సూచన చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఇల్లు పేరుతో స్థలాలు ఇచ్చారని కానీ ఆ ఇల్లు చాలా వరకు పూర్తి కాలేదన్నారు కారణం ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ఏమాత్రం సరిపోవట్లేదని ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 15 16 17 తేదీలలో బాపట్లలో జరుగుతున్నాయని దీనిని అన్ని వర్గాల వారు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు

# పట్టాలపై రాళ్లతో నింపిన డ్రమ్ము..తప్పిన ప్రమాదం

**ఔరంగాబాద్**

ముంబయి - సికింద్రాబాద్ దేవగిరి ఎక్స్ప్రెస్ రైలుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. పట్టాలపై రాళ్లతో నింపిన డ్రమ్మును గుర్తించిన డ్రైవర్ వెంటనే ఎమర్జెన్సీ బ్రేక్లు వేసి రైలును ఆపారు. దీంతో ప్రమాదం తప్పింది. మహారాష్ట్రలోని జల్నా జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది.

ముంబయి నుంచి సికింద్రాబాద్ బయల్దేరిన ఈ రైలు శుక్రవారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో సతోనా - ఉస్మాన్పుర్ స్టేషన్ల మధ్య ప్రయాణిస్తుండగా పట్టాలపై ఏదో వస్తువు ఉండటాన్ని లోకోపైలట్ గుర్తించారు. అప్రమత్తమైన పైలట్ రైలును ఆపి కిందకు దిగి చూడగా.. ట్రాక్ మధ్యలో రాళ్లలో నిండిన డ్రమ్ము కన్పించింది. దీంతో లోకోపైలట్ వెంటనే రైల్వే భద్రతా సిబ్బంది (ఆర్పీఎఫ్)కి సమాచారమిచ్చారు. ఆర్పీఎఫ్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని డ్రమ్మును తొలగించారు. ఆ తర్వాత రైలు తిరిగి సికింద్రాబాద్ బయల్దేరింది. ఈ ఘటనలో రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని అధికారులు తెలిపారు.

# ఎస్వీబీసీకి విశ్వవ్యాప్త గుర్తింపు

**- రాబోయే రోజుల్లో మరింత విస్తృతంగా ధర్మప్రచార కార్యక్రమాలు**

**- 15వ వార్షికోత్సవంలో టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి**

**తిరుపతి, జులై 07**




నాలుగేళ్ల తమ ధర్మకర్తల మండలి హయాంలో శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభించిందని టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి చెప్పారు. రాబోయే రోజుల్లో ఎస్వీబీసీ ద్వారా మరింత విస్తృతంగా ధర్మప్రచార కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని తెలిపారు. ఎస్వీబీసీ 15వ వార్షికోత్సవం శుక్రవారం తిరుపతిలోని ఛానల్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైవి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావడానికి కూడా భయపడిన సమయంలో ఈవో ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా చక్కటి కార్యక్రమాలను రూపొందించి ప్రసారం చేశారని చెప్పారు. ఎస్వీబీసీ ద్వారా ప్రసారం అయిన సుందరకాండ, భగవద్గీత లాంటి పారాయణాలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయన్నారు. తద్వారా ఛానల్‌కు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వీక్షకులు పెరిగారని, ఎస్వీబీసీ యూట్యూబ్, ఆన్‌లైన్ రేడియో కూడా భక్తుల ఆదరణ పొందుతున్నాయని చెప్పారు. హిందీ, తమిళం, కన్నడ భాషలకు ఆయా కేంద్రాల్లో స్టూడియోలు నిర్మించి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా భక్తులను ఆకట్టుకునేలా కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి కూడా మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. టీటీడీ ఈవో, ఎస్వీబీసీ ఎండి శ్రీ ఎవి. ధర్మారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమష్టి కృషితో ఛానల్ ఈ స్థాయికి చేరుకుందని చెప్పారు. టీటీడీ సంస్థలతోపాటు సంస్కృత విశ్వవిద్యాలయంలోని పండితులు, ప్రవచనకర్తలు, మేధావులను అను సంధానం చేసి చక్కటి కార్యక్రమాలకు రూపకల్పన చేశామన్నారు. జూలై 3వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీమద్ భాగవతం ప్రవచనానికి విశేషమైన స్పందన వస్తోందని, యూట్యూబ్‌తోపాటు ఛానల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారని చెప్పారు. భక్తితోపాటు సమాజంలో మంచిని పెంపొందించడానికి జరుగుతున్న కృషిని భవిష్యత్తులో మరింతగా ముందుకు తీసుకుపోవడానికి ఛానల్ ఉద్యోగులు పని చేయాలని పిలుపునిచ్చారు.

ఎస్వీబీసీ ఛైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర మాట్లాడుతూ ఉద్యోగులు భక్తిమార్గంలో ఛానల్‌ను ప్రగతిపథంలో నడిపిస్తున్నారని చెప్పారు. ఎస్వీబీసీ సిఈవో శ్రీ షణ్ముఖ్‌కుమార్ వార్షిక నివేదికను చదివి వినిపించారు. రాబోయే రోజుల్లో రూపొందించనున్న కార్యక్రమాలను వివరించారు. వార్షికోత్సవం సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన వివిధ క్రీడాపోటీల విజేతలకు టీటీడీ ఛైర్మన్, ఈవో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డులు సభ్యులు నందకుమార్, టీటీడీ జేఈవో సదా భార్గవి, ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, ఎస్వీబీసీ బోర్డు సభ్యురాలు వసంత కవిత, సలహాదారు నాగదుర్గారావు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో గాయపడిన చిన్నారిని శ్రీవారే రక్షించారు

**- టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి**

**- పూర్తి ఆరోగ్యంతో చిన్నారి కౌశిక్ డిశ్చార్జి**

అలిపిరి నడక మార్గంలో చిరుత దాడిలో గాయపడిన చిన్నారి కౌశిక్‌ను శ్రీవారే రక్షించారని టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి తెలిపారు. 14 రోజుల చికిత్స అనంతరం పూర్తి ఆరోగ్యంతో ఉన్న చిన్నారిని శుక్రవారం ఛైర్మన్ సమక్షంలో వైద్యులు డిశ్చార్జి చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడారు. జూన్ 22న రాత్రి చిన్నారిపై చిరుత దాడి జరిగిందని, టీటీడీ అధికారులు వెంటనే స్పందించి శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభించారని చెప్పారు. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో బాలుడికి చికిత్స జరిగిందని వివరించారు. ప్రస్తుతం బాలుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని తెలిపారు. అటవీ శాఖ సహకారంతో చిరుతను బంధించి దట్టమైన అటవీ ప్రాంతంలో వదిలిపెట్టామని చెప్పారు. నడకమార్గాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారని తెలియజేశారు. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన బాలుడి తల్లిదండ్రులు బి.పులికొండ, బి.శిరీష మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దయతోనే తమ బిడ్డ ప్రాణాలతో దక్కాడని సంతోషం వ్యక్తం చేశారు . స్వామి వారికి తాము జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. అలాగే చిరుత దాడి జరిగిన 15 నిమిషాల్లో టీటీడీ ఈవో ఎవి. ధర్మారెడ్డితోపాటు ఇతర అధికారులు ఘటనాస్థలానికి చేరుకుని తమ బిడ్డను చిన్నపిల్లల అసుపత్రికి తరలించారని చెప్పారు. వీరికి కూడా ధన్యవాదాలు చెబుతున్నామని చెప్పారు . ఆసుపత్రిలో వైద్యులు ఎంతో ఓపికగా మెరుగైన వైద్యం అందించి పూర్తి ఆరోగ్యంతో తమ బిడ్డను తిరిగి అప్పగించారని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యం చక్కగా చేస్తున్నారని, పారిశుద్ధ్యం మెరుగ్గా ఉందని చెప్పారు. ఉచితంగా తమ బిడ్డకు వైద్యం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో సదా భార్గవి, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్

**అనంతపురం**

గిఫ్ట్ డీడ్ కింద లాడ్జ్ రిజిస్ట్రేషన్ చేయడానికి లంచం డిమాండ్ చేసిన అనంతపురం సబ్ రిజిస్ట్రార్ సత్య నారాయణమూర్తి ఏసీబీకి దొరికిపోయాడు. డాక్యుమెంట్ రైటర్ చంద్రశేఖరరావుత ోపాటు అతని అసిస్టెంట్ కృష్ణ మురళీ ద్వారా 1.30 లక్షలు తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టు బడ్డాడు. వివరాలను ఒంగోలు ఏసీబీ డీఎస్పీ, అనంతపురం ఇన్‌చార్జ్ ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాకు వివరించారు. అనంతపురానికి చెందిన అన్నదమ్ములు ముత్తుకూరు రామ్మోహన్‌రావు, రవీంద్ర నాథ్ 1996లో ఆర్టీసీ బస్టాండు సమీపంలోని స్థలం కొనుగోలు చేశారు. ప్రస్తుతం 'కోమల' పేరుతో లాడ్జ్ నడుపుతున్నారు. గత నెల రామ్మోహన్ రావు అన్న మరణించారు. దీంతో అన్న వాటాను గిఫ్ట్ డీడ్ కింద తనపేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రామ్మోహన్‌రావు భావించారు. అన్ని పత్రాలతో అనంతపురం సబ్‌రిజిస్ట్రార్‌ను కలవగా.. స్థలాన్ని పరిశీలించి అనంతరం రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పారు. స్థలాన్ని పరిశీలించి.. ఇది కమర్షియల్ లాడ్జ్ భవనం అయినందున రిజిస్ట్రేషన్ చేయడానికి కుదరదని తెలిపారు. అక్కడే ఉన్న డాక్యుమెంట్ రైటర్ చంద్రశేఖర్‌రావు కలుగజేసుకుని డబ్బిస్తే రిజిస్ట్రేషన్ చేస్తారని చెప్పారు. రూ. లక్ష ఇచ్చేందుకు రామ్మోహన్ సిద్ధపడినా సబ్ రిజిస్ట్రార్ ఒప్పుకోలేదు. రూ. 2 లక్షలిస్తే పని చేస్తామని చెప్పారు. డాక్యుమెంట్ రైటర్ చంద్రశేఖరరావు వద్ద బేరమాడితే రూ. 1.30 లక్షలకు ఒప్పుకున్నాడు. లంచం ఇవ్వడం ఇష్టం లేని రామ్మోహన్.. ఏసీబీ అధికారులను సంప్రదించాడు. వారి సూచన మేరకు గురువారం రూ. 1.30 లక్షలు తీసుకుని సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణను కార్యాలయంలో కలిశారు. అతని సూచన మేరకు డబ్బును డాక్యుమెంట్ రైటర్ చంద్రశేఖరరావు ఇవ్వగా, అతను అసిస్టెంట్ కృష్ణమురళీకి ఇచ్చాడు. సాయంత్రం 4 గంటల సమయంలో కృష్ణమురళీ నుంచి సబ్‌రిజిస్ట్రార్ తీసుకుంటుండగా, అప్పటికే మాటు వేసిన ఏసీబీ అధికారులు పట్టు కున్నారు. కృష్ణమురళీ ఏసీబీ అధి కారులను చూసి ఉడాయించే ప్రయత్నం చేయగా, అతనికి అక్కడే కౌన్సెలింగ్ ఇచ్చారు. సబ్ రిజిస్ట్రార్ సత్యనారాయణ సెల్‌ఫోన్‌లో జరిపిన సంభాషణలు రికార్డు కావడంతో వాటిని స్వాధీనం చేసుకు న్నారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ సత్యనారా యణతోపాటు డాక్యుమెంట్ రైటర్ చంద్రశేఖర రావు, అసిస్టెంట్ కృష్ణ మురళీలను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. న్యాయస్థానంలో హాజరు పరుస్తామన్నారు.

# ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం..ఇద్దరు మహిళలు మృతి

**మేడ్చల్**

కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాద్గార్‌పల్లి సమీపంలో ఓ డీసీఎం కూలీలను ఢీకొట్టింది. దీంతో ఇద్దరు మహిళలు మృతి చెందారు. ఔటర్ రింగ్ రోడ్డుపై మహిళలు పారిశుద్ధ్య పనులు చేస్తోన్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను లింగమ్మ , తిరుపతమ్మగా పోలీసులు గుర్తించారు. మృతులు బీరంగూడ ప్రాంతానికి చెందిన వారని పోలీసులు చెప్పారు. మరోవైపు, ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన పది నిమిషాలకే అక్కడే మరో ప్రమాదం జరిగింది. ప్రమాదాన్ని చూస్తూ ఓ డ్రైవర్ నిర్లక్ష్యంగా ఆటోను నడిపాడు. దీంతో ఆ ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలు అయినట్లు తెలుస్తోంది. ఔటర్ రింగ్ రోడ్ పై ట్రాఫిక్ భారీగా స్తంభించింది. అదే సమయంలో మృతులు లింగమ్మ, తిరుపతమ్మ బంధువులు ఔటర్ రింగ్ రోడ్డు పనుల కాంట్రాక్టర్ రావాలంటూ అంబులెన్స్ ను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, మృతుల బంధువులకు మధ్య వాగ్వాదం జరిగింది.

# వైసిపి, టీడీపీలు మోసం చేస్తున్నాయి

**మదనపల్లె**

మదనపల్లె మైనార్టీలను వైసిపి, బిసిలను టిడిపి మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని బిఎస్పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందెల గౌతం ఆరోపించారు. నేడు మదనపల్లె బిఎస్పి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 9వ తేదీన విజయవాడలో బిఎస్పి ఆధ్వర్యంలో బిసిల సమస్యల పై జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో నాయకులు రెడ్డి మోహన్, రమణ, బాలాజీ, శీను, హరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతం మాట్లాడుతూ మన రాష్ట్రంలో వైసిపి మైనార్టీలను వాడుకొని వారిని మోసం చేస్తుంటే టిడిపి తానేమీ తక్కువ కాదన్నట్టు బిసాలను వాడుకొని మోసం చేస్తోందని, బిజెపి కాపులను ఇన్ని రోజులు వాడుకొని మోసం చేసిందని ఆరోపించారు. అన్ని వర్గాల వారికి, కులాల వారికి న్యాయం చేసేది ఒక్క బిఎస్పి మాత్రమేనని పేర్కొన్నారు. కావున బిసిలు ఈ నెల 9వ తేదీన విజయవాడలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు.

# గవర్నర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి స్వాధీనం

**విజయవాడ**

గవర్నర్ పేటలో గంజాయి కలిగి ఉన్నారన్న సమాచారంతో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి నాలుగు కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు విజయవాడ సౌత్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ బి రవి కిరణ్ మీడియా సమావేశంలో తెలిపారు. శుక్రవారం గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ జరిగిన మీడియా సమావేశంలో సౌత్ ఎసిపి రవికాంత్ పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా పర్యవేక్షణలో ఈస్ట్ జోన్ లాండ్ ఆర్డర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆఫీస్ రోడ్ లో ఉన్న బక్షి మోటార్స్ వద్ద గంజాయి కలిగి ఉన్నారన్న సమాచారంతో మేడికొండ నితిన్ రాజ్, మాచర్ల గుణ శివశంకర్, గుత్తి ప్రవిణ్ ,కార్తీక్ విజయవాడ ఇచ్చిన సమాచారం మెరకు3కేజీల 400 పైన గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది. పైకి తక్కువగా వస్తుంది అనే సమాచారం మేరకు వాళ్ళు తీసుకోచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ సుబ్రమణ్యం. ఎస్సై ప్రమీల మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయం రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**భూమి పూజ చేసిన వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి**

**బద్వేలు**

బద్వేల్ పట్టణంలో సుదీర్ఘకాలంగా సమస్యగా మారిన శివాలయం రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది శివాలయం రోడ్డులో సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు శుక్రవారం బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి భూమి పూజ చేశారు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ పొడవునా దాదాపు మూడు కోట్ల రూపాయల ఖర్చుతో సిమెంటు రోడ్డు నిర్మిస్తున్నారు ఈ రహదారిలో సిమెంట్ రోడ్డు నిర్మించాలని చాలాకాలంగా స్థానికులు కోరుతున్నారు వారి కోరిక ఇప్పుడు నెరవేరింది బద్వేల్ మున్సిపాలిటీకి ప్రభుత్వం 130 కోట్ల రూపాయలు అభివృద్ధి పనుల కోసం మంజూరు చేసింది అందులో భాగంగా ఇప్పటికీ 35 కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మించారు అందులో భాగంగానే శివాలయానికి వెళ్లే దారిని సిమెంట్ రోడ్డు గా మారుస్తున్నారు నెల్లూరు రోడ్డు జాతీయ రహదారి నుంచి సిమెంట్ రోడ్డు పనులు చేపట్టారుఈ కార్యక్రమంలో బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్లు సాయి కృష్ణ గోపాల స్వామి సగర సంగం చైర్మన్ రమణమ్మ మున్సిపల్ కమిషనర్ కెవి కృష్ణారెడ్డి మున్సిపల్ డి ఈ సుమన్ రెడ్డి వైకాపా కౌన్సిలర్లు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# మోడీ టూర్ బహిష్కరిస్తున్నాము

**హైదరాబాద్, జూలై 7 :**

తెలంగాణ పుట్టుకనే అవమానించిన దుర్మార్గపు ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ పర్యనను తాము బహిష్కరిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ప్రకటించారు. తల్లిని చంపి బిడ్డను వేరి చేసినట్లు.. తెలంగాణను ఏపీ నుంచి వేరు చేశారని నాడు ప్రధాని చేసిన కామెంట్లను గుర్తు చేశారు. ఏ మొహం పెట్టుకొని ప్రధాని తెలంగాణకు వస్తున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంత్రులు జగదీష్ రెడ్డి, సత్యవతి రాథోడ్ లతో కలిసి మంత్రి కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈక్రమంలోనే ఆయన ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు చేశారు. విభజన హామీల్లో ప్రధాని మోదీ ఒక్కటి కూడా నెరవేర్చలని చెప్పుకొచ్చారు. గుజరాత్ కు రూ.20 వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చారని.. తెలంగాణకు కేవలం 521 కోట్ల నిధులు ఇవ్వడం ఏంటని అడిగారు. తెలంగాణ పట్ల ప్రధాని మొసలి కన్నీరు కారుస్తున్నారని.. కానీ ఈ రాష్ట్ర ప్రజలు అంత అమాయకులు కాదని చెప్పారు. రేపటి(శనివారం) ప్రధాని పర్యటనను బహిష్కరిస్తున్నట్లు వెల్లడించారఅంతేకాకుండా గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ హామీ ఏమైందని ప్రధాని మోదీని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.. బీజేపీని, ప్రధాని మోదీని ఎందుకు విమర్శించరని ప్రశ్నించారు. గాంధీ భవన్ లో గాడ్సే దూరాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆర్ఎస్ఎస్ వ్యక్తి అంటూ ఆరోపించారు. భూ దందాలు చేసే వ్యక్తులే ధరణిని వద్దంటున్నారని విమర్శించారు. ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కలిసే పని చేస్తున్నాయని చెప్పారు. ఆ పార్టీల మోసాలు అన్నీ తెలంగాణ ప్రజలకు తెలుసని అన్నారు. సీఎం కేసీఆర్ పోరాట పటిమ గురించి అన్ని రాష్ట్రాల ప్రజలకు తెలుసున్నారు. అందుకే ఏ రాష్ట్రానికి వెళ్లినా బీఆర్ఎస్ కు, ముఖ్యమంత్రి కేసీఆర్ కు బ్రహ్మరథం పడుతున్నారని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పాలనులో ఏదైనా జరిగిందంటే నిరుద్యోగం, అప్పులు మాత్రమేనని ఎద్దేవా చేశఆరు. రాహుల్ గాంధీ అడ్డగోలు ఆరోపణలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పారు. ఏ అర్హతతో రాహుల్ గాంధీ తమపై ఆరోపణలు చేస్తున్నారో చెప్పాలని అన్నారు. అలాగే ఇటీవలే కుసుమ జగదీష్, సాయిచంద్ హఠాన్మరణాలు తనను ఎంతగానో బాధించాయన్నారు. వీరిద్దరి మరణం పార్టీకి తీరని లోటు అని చెప్పుకొచ్చారు. ఇద్దరి మృతితో సీఎం కేసీఆర్ కూడా కలత చెందారని వివరించారు. సాయిచంద్ , కుసుమ జగదీష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల తరపున రూ. 1 కోటి 50 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు.

# దేవనకొండ లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న రోగులు.

**దేవనకొండ**

మండల పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విషయానికొస్తే స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులు సెలైన్ ఎక్కించుకోవడానికి సరైన సదుపాయం లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పేషెంట్లు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ హాస్పిటల్ కు అనారోగ్య కారణంగా ఆయ రోగాలు బట్టి సెలైన్ ఏక్కించుకుందామని వస్తే సరైన బెడ్స్ లేక చిన్న బల్లలపై పడుకోబెట్టి సెలైన్ ఎక్కిస్తున్నారు. అంతేకాకుండా గర్భవతులుకు చాలా ఇబ్బందిగా ఉంటుందని పేషెంట్లు పడుకోడానికి ఇబ్బంది కలిగి అటు ఇటు కదిలితే వెంటనే వాపులు వస్తున్నాయని ఈ విషయాన్ని ఎన్నిసార్లు వైద్యాధికారులకు తెలిపిన పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని వారు మాత్రం ఏసీ రూముల్లో హాయిగా కూర్చుని కాలం గడుపుతున్నారని తెలిపారు కాబట్టి వెంటనే దీనిపై పై అధికారులు స్పందించి సరైన సదుపాయంలు కల్పిస్తారని కోరారు.

# పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వెల్లడి

**హైదరాబాద్, జూలై 7 :**

తెలంగాణలో పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు వచ్చేశాయి. శుక్రవారం(జులై 7న) మధ్యాహ్నం 3 గంటలకు అధికారులు ఫలితాలను విడుదల చేశారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నెంబరు నమోదుచేసి ఫలితాలు చూసుకోవచ్చు. విద్యార్థులకు జూన్ 14 నుంచి 22 వరకు పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 70 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌తోపాటు ఇతర వెబ్‌సైట్‌లలోనూ అందుబాటులో ఉంచారు. తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు శుక్రవారం (జులై 7) విడుదలయ్యాయి. మధ్యాహ్నం 2 గంటలకు ఆన్‌లైన్‌లో ఫలితాలను ఇంటర్ బోర్డు ప్రకటించింది. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచింది. విద్యార్థులు తమ హాల్‌టికెట్ నెంబరు నమోదుచేసి ఫలితాలు చూసుకోవచ్చు. ఇంటర్ జనరల్, ఒకేషనల్, బ్రిడ్జ్ కోర్సు, ఒకేషనల్ బ్రిడ్జ్ కోర్సు అన్ని కోర్సుల ఫలితాలను ఇంటర్ బోర్డు విడుదల చేసింది. తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 12 నుంచి 20 వరకు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఉదయం ఫస్టియర్ విద్యార్థులకు, మధ్యాహ్నం సెకండియర్ వారికి పరీక్షలు జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా 933 పరీక్షాకేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌కి కలిపి మొత్తం 4,12,325 మంది విద్యార్థులు ఈ పరీక్షలను రాశారు. ఇందులో ఫస్టియర్‌కి 2,70,583 మంది, సెకండియర్‌కి 1,41,742 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.తెలంగాణలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల గడువును ఇంటర్ బోర్డు పొడిగించింది. రాష్ట్రంలోని అన్ని రకాల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశానికి తుది గడువును జూన్ 25 వరకు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ జులై 1న ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు నుంచి అనుబంధ గుర్తింపు పొందిన కళాశాలల్లోనే ప్రవేశాలు తీసుకోవాలని, ఆయా కాలేజీల జాబితా బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని విద్యార్థులు, తల్లిదండ్రులకు మిత్తల్ సూచించారు. ఇప్పటివరకు ప్రవేశాలు పొందని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా.. ఈ ఏడాది ప్రభుత్వ కాలేజీల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు నవీన్‌మిట్టల్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇంటర్‌లో బైపీసీనా, ఎంబీబీఎస్ సీటు రాకపోయినా సరే – మరెన్నో కోర్సులున్నాయి! ఇంటర్ లో బైపీసీ తీసుకొని.. ఆ తర్వాత ఏం చేయాలో తెలియక చాలా మంది విపరీతంగా భయపడిపోతుంటారు. ముఖ్యంగా ఎంబీబీఎస్ లో సీటు రాకపోతే ఆ తర్వాత ఏం చేయాలో తెలియక అనేక ఇబ్బందులు ఎదుర్కుంటారు. బీఏఎంఎస్, బీహెచ్ఎంఎస్, బీడీఎఎస్, బీవీఎస్సీ అండ్ ఏహెచ్ కోర్సుల్లో చేరుతుంటారు. మరికొంత మంది విదేశాల్లోనూ వైద్య విద్య అభ్యసించడానికి వెళు ంటారు. కానీ ఇంటర్ లో బైపీసీ చదివి ఎంబీబీఎస్ యే కాకుండా ఆ తర్వాత చదివేందుకు అనేక కోర్సులు ఉన్నాయి. జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) అడ్వాన్స్‌డ్‌కు హాజరయ్యే తెలుగు విద్యార్థులకు కేంద్రప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. నీట్, జేఈఈ మెయిన్ తరహాలోనే జేఈఈ అడ్వాన్స్డ్ పరీక్షనూ తెలుగు సహా 11 ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఐఐటీ కౌన్సిల్, ఐఐటీ ఢిల్లీని ఆదేశించింది. ప్రధానంగా ఐఐటీల్లో డ్రాపౌట్ల నివారణకు తీసుకోవల్సిన చర్యలపై ఐఐటీ కౌన్సిల్ దృష్టి పెట్టింది. డ్రాపౌట్స్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేసి నివేదికను ఇవ్వాలని ఐఐటీ ఖరగ్‌పూర్‌ను కౌన్సిల్ ఆదేశించింది. గత ఏప్రిల్‌లో జరిగిన ఐఐటీ కౌన్సిల్ మీటింగ్‌కు సంబంధించిన తీర్మానాలను కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది.

# శంకర్ కు కేటాయింపు సబబే

**హైదరాబాద్, జూలై 7:**

సినిమా దర్శకుడు శంకర్‌కు భూ కేటాయింపును తెలంగాణ హైకోర్టు సమర్థించింది. ఆ భూ కేటాయింపులో తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. శంకర్‌కు భూ కేటాయింపును సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌ను కొట్టివేసింది. పిటిషన్‌పై బుధవారమే విచారణ జరిపిన న్యాయస్థానం శంకర్‌కు స్టూడియో నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయిస్తే తప్పేమిటని ప్రశ్నించింది. భూకేటాయింపులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు ఉన్నాయని, ఒక్కో అవసరానికి ఒక్కో విధానం ఉటుందని అభిప్రాయపడింది.ప్రభుత్వం సినీ కళాకారులకు, క్రీడాకారులకు భూములను కేటాయిస్తుందని, ఇందులో తప్పుపట్టాల్సిన అవసరం లేదని పేర్కొంది. ప్రఖ్యాత దర్శకులు సత్యజిత్ రే, హజారికాకు ఆయా ప్రభుత్వాలు భూములు కేటాయించాయని గుర్తుచేసింది. రంగారెడ్డి జిల్లా శంకరపల్లి మండలం మోకిలా గ్రామంలోని సర్వే నం.8లో ఎకరం రూ.5 లక్షల చొప్పున 5 ఎకరాలను



దర్శకుడు శంకర్‌కు కేటాయించడాన్ని సవాల్ చేస్తూ కరీంనగర్‌కు చెందిన జే శంకర్ 2020లో ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీతో కూడిన ధర్మాసనం ఎదుట వాదనలు పూర్తి కావడంతో భూ కేటాయిపును సమర్థిస్తూ తీర్పు ఇచ్చారువిచారణ సందర్భంగా తెలంగాణ ఫిలిం డెవల్‌పమెంట్ కార్పొరేషన్(ఎ?ఫడీసీ) సిఫార్సులకు అనుగుణంగానే సినీ దర్శకుడు ఎన్.శంకర్‌కు అంతర్జాతీయ ప్రమాణాలతో ఫిలిం/టీవీ స్టూడియో నిర్మాణానికి ఐదెకరాలు కేటాయించినట్లు హైకోర్టుకు ప్రభుత్వం తెలిపింది. హైదరాబాద్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం 1975లో అన్నపూర్ణ స్టూడియో నిర్మాణానికి ఎకరం రూ.5 వేలు చొప్పున 22 ఎకరాలు కేటాయించారని గుర్తు చేశారు. 1983లో పద్మాలయ స్టూడియో నిర్మాణానికి ఎకరం రూ.8,500 చొప్పున 1984లో సురేశ్ ప్రొడక్షన్స్‌కు ఐదెకరాలు, 2001లో అనందర్ సినీ సర్వీసె?సకు జూబ్లీహిల్స్‌లో ఎకరానికి రూ.8,500 చొప్పున కేటాయించారన్నారు.అదే ప్రమాణికంగా సినీ దర్శకుడు శంకర్‌కు స్టూడియో నిర్మాణానికి స్థలం కేటాయించినట్లు తెలిపారు. తాము కేటాయింపులు చేసే నాటికి సబ్‌రిజిస్ట్రార్ లెక్కల ప్రకారం ఎకరం రూ.20 లక్షలుగా ఉందని అరవింద్ వివరణ ఇచ్చారు. ఇటీవల కుల సంఘాలకు ఇచ్చిన భూములపై హైకోర్టు స్టే విధించడంతో.. శంకర్‌కు కేటాయించిన భూమి విషయంలో హైకోర్టు ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న ఉత్కంఠ ఏర్పడింది. శంకర్ తెలంగాణ ఉద్యమ సమయంలో జై బోలో తెలంగాణ అనే సినిమాను తెరకెక్కించారు.

# విజయవాడ ఆలయ సిల్క్ యజమాని అవినాష్ గుప్త ను వెంటనే అరెస్టు చేయాలి

**రాయలసీమ ప్రాంతీయ పద్మశాలి సంఘం కార్యదర్శి యం ఆర్ శ్రీనివాసులు**

**ఎమ్మిగనూరు**

ఎమ్మిగనూరు పట్టణంలో ధర్మవరం చేనేత వస్త్ర వ్యాపారులైన శశి, ఆనందు లు విజయవాడకు చెందిన ఆలయ సిల్క్ వ్యాపారి అవినాష్ గుప్తా కు ధర్మవరం పట్టుచీరలు సప్లై చేస్తుండేవారిని వీరికి అవి నాష్ గుప్తా దాదాపుగా 4 లక్షల రూపాయలు బకాయి పడ్డాడని చాలా రోజుల నుంచి బగాయి పడ్డ డబ్బులను అడుగుతా ఉంటే రేపు మాపు అని చెప్పేవాడని ఈరోజు కచ్చితంగా చేనేత వస్త్రాల సొమ్ము అడిగినందుకు నిర్బంధించి బట్టలు ఊడదీసి,చిత్రహింసల పాలు చేసిన విజయవాడ ఆలయ సిల్క్స్ యజమాని అవినాష్ గుప్త ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని రాయలసీమ ప్రాంతీయ పద్మశాలి సంఘం కార్యదర్శి యం ఆర్ శ్రీనివాసులు,స్వకుల సాలే సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గణేష్, తొగుట వీర క్షత్రియ సంగం ప్రధాన కార్యదర్శి తోగుట నరసింహులు డిమాండ్ చేశారు. దాదాపు ఈ సంఘటన 20 రోజులు కావస్తున్న బాధితులు భయపడి కేసు పెట్టకపోయిరని అవినాష్ గుత్త వ్యాపారస్తులను చిత్రహింసలు చేస్తున్న వీడియోను ధర్మవరం వ్యాపారస్తులకు పోస్ట్ చేయడం ఆ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అసలు విషయం బయటపడిందని అన్నారు.సుమోటోగా పోలీసులు ఈ కేసును తీసుకుని ఆలయ సిల్క్స్ ను సీజ్ చేసి తక్షణం అవినాష్ గుప్త ను అరెస్టు చేయాలని కోరుతున్నాం,. వైకాపా నాయకుడైన ఈ అవినాష్ గుప్త గతంలోనే ఎంతోమందికి డబ్బులు ఎగ్గొట్టి చుక్కలు చూపించిన ఈ దుర్మార్గుడిపై చర్యలు తీసుకోవాలని అన్నారు ధర్మవరం చేనేత వస్త్రాలు యజమానులకు చాలామందికి బకాయి పడ్డాడని డబ్బులు అడిగితే కిరాయి ముఖలతో బెదిరించి వారిపై దాడి చేయించిన సంఘటనలు చాలా ఉన్నాయని ఆ సంఘటనలు ఇప్పుడిప్పుడే బయటికి వస్తున్నాయని అక్కడున్న ప్రజాప్రతినిధి అండ చూసుకుని బెదిరింపులకు పాల్పడుతున్న అవినీతి గుప్తనే చట్టపరంగా చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని రాయలసీమ పద్మశాలి సంఘం డిమాండ్ చేస్తున్నాము.ఇలాంటి సంఘటన పుణ వ్రతం కాకుండా చూడాలని అన్నారు.ఈ విషయమై చేనేత సంఘ నాయకులు ప్రజాప్రతినిధులు చొరవ చూపించాలి ధర్మవరం చేనేత వ్యాపార శశి, ఆనంద్, లకు అండగా నిలవాలని ఏ సంఘటనలపై త్వరలోనే కార్యాచరణ కమిటీ ఏర్పాటుచేసి కార్యక్రమం చేపట్టాలని చేనేత నాయకులను చేనేత ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తిచేశారు చేనేత సమాజానికి జరిగిన అవమానంగా భావించాల్సి ఉంటుంది... తక్షణం అందరూ స్పందించాలని కోరుతున్నాని అన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన తపాల భీమా

**కోరుట్ల**

మృతుడి జీవితానికి తపాల ప్రమాద భీమా అండగా నిలిచింది. కోరుట్ల పట్టణానికి చెందిన దొనకంటి శ్రీనివాస్ పని నిమిత్తం బైక్ మీద వెళ్తుండగా అకస్మాత్తుగా కోతులు అడ్డం రావడంతో రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్ పోస్ట్ ఆఫీస్ లో ప్రమాద జీవిత భీమా పథకాన్ని తీసుకోవడంతో అతడి కుటుంబానికి భీమా కింద 10 లక్షలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కును శుక్రవారం కోరుట్ల పోస్ట్ ఆఫీసు ఆవరణలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్,మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్




చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి రూ. 396 భీమా తీసుకుంటే ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు అంద జేయనున్నట్లు తెలిపారు. ఆనంతరం మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ కార్పొరేషన్ లో దాదాపు 300 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారని వారికి ఇట్టి పాలసీ గురించి అవగాహన కలిగించి అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఈ పాలసీలని తీసుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రవణ్, వార్డ్ కౌన్సిలర్ రుద్ర సుజాత, ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ రాజేష్, బజాజ్ రీజినల్ హెడ్ చంద్ర శేఖర్, సబ్ పోస్ట్ మాస్టర్ నందయ్య, పోస్టల్ అసిస్టెంట్ ప్రవీణ్, మెయిల్ ఓవర్సీర్ అంజయ్య, పోస్ట్ మెన్ నారాయణ, పోస్టల్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# పవన్ పై అనుచిత వ్యాఖ్యలు...

## లీగల్ నోటీసులు జారీ

**విజయవాడ, జూలై 7**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితంపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, అనుచిత వ్యాఖ్యలు చేసిన సోషల్ మీడియా హ్యాండిల్స్ పై ఆ పార్టీ పోలీసులకు ఫిర్యాదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. అత్యధికంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటుగా, వారి అనుబంధ యూట్యూబ్ ఛానెల్స్, పలు మీడియా సంస్థలు ఉన్నాయి. వీరందరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జనసేన పార్టీ ప్రకటించింది. వైసీపీకి చెందిన పన్నెండు ట్విట్టర్ అకౌంట్ల వివరాలను కూడా జనసేన ప్రకటించింది. జనసేన పార్టీ, జనసేన కార్యకర్తల్లో పవన్ కల్యాణ్ గురించి తప్పుడు ప్రచారం చేయడం ద్వారా గందరగోళం సృష్టించాలని ఆయన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలన్న కుట్రతోనే ఇలాంటి పోస్టులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం కోసం సోషల్ మీడియాలో పెట్టారని జనసేన ఆరోపించింది. ఇది ఖచ్చితంగా కొంత మంది వ్యక్తులు కుట్ర పూరితంగా చేసిన పన్నాగమేనని .. శాంతిభద్రతలకు భంగం కలిగించడంతో పాటు రాజకీయ పరమైన ప్రయోజానాలు పొందడానికి ..ఇలాంటి పనులు చేస్తున్నారని జనసేన స్పష్టం చేసింది. ఇలా తప్పుడు ప్రచారం చేసిన వారంతా.. వెంటనే క్షమాపణ చెప్పాలని జనసేన డిమాండ్ చేసింది. క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తీసుకునేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని.. పరువు నష్టం, క్రిమినల్ కుట్ర వంటి నేరాల కింద కేసులు నమోదు చేస్తామని తెలిపింది. రెండు రోజుల క్రితం పవన్ కల్యాణ్ తన భార్య అన్నా లెజ్నోవాతో విడిపోయారని.. విడాకులు తీసుకున్నారన్న ప్రచారాన్ని కొన్ని మీడియా సంస్థలు ప్రారంభించాయి. దీంతో పవన్ కల్యాణ్ వ్యక్తిగత జీవితంపై వైఎస్ఆర్‌సీపీ మద్దతుదారులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. చాలా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. అయితే పవన్ కల్యాణ్.. వారాహి యాత్రకు తన సతీమణితో కలిసి పూజలు చేసి ఆ వార్తలన్నీ అబద్దాలని పరోక్షంగా క్లారిటీ ఇచ్చారు. కానీ కొంత మంది వైఎస్ఆర్‌సీపీ నేతలు ఈ ఫోటో కూడా కల్పితమేనే.. గ్రాఫిక్స్ అంటూ వీడియోలు రిలీజ్ చేశారు. దాని కింద కూడా వికృతమైన కామెంట్లు పెట్టారు. ఇవన్నీ వైరల్ కావడంతో.. తమ వ్యక్తిగత జీవితాన్ని ఇంకా ఎక్కువ టార్గెట్ చేసుకుంటారన్న ఉద్దేశంతో.. వీటికి చెక్ పెట్టాలని పవన్ కల్యాణ్ డిసైడయ్యారు. జనసేన లీగల్ సెల్ పవన్ అనుమతితో.. ముందుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. స్పందించని వారిపై కేసులు పెట్టనున్నారు. ఏపీలో పోలీసులు కేవలం వైసీపీ నేతలు చేసే ఫిర్యాదులకే స్పందిస్తారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే కోర్టులో కూడా కేసు ఫైల్ చేయాలని నిర్ణయించుకున్నారు.

# బంజారాహిల్స్‌లో హిట్ అండ్ రన్

**హైదరాబాద్, జూలై 7 :**

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో అతివేగంతో కారు బీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో అర్ధరాత్రి రోడ్డుపైకి వచ్చిన మహిళలు, ర్యాష్‌డ్రైవింగ్ చేశారు. బంజారాహిల్స్‌లో బీఎండబ్ల్యూ యా 09 ఇఏ 5688 నెంబర్ కారు రాత్రి అతివేగంతో వచ్చింది. ఖాళీగా ఉన్న రోడ్డుపై జీహెచ్ఎంసీ ఉద్యోగి బైక్‌పై వస్తున్నాడు. తన రూట్లోనే వెళున్నాడు. కానీ ఉన్నట్లుండి తెలుపు బీఎండబ్ల్యూ కారు వేగంగా దూసుకొచ్చింది. జీహెచ్ఎంసీ ఉద్యోగి జి.బాలచందర్ బైక్‌పైకి దూసుకెళ్లింది. దాంతో అతను రోడ్డుపై దూరంగా పడిపోయాడు. కారులో ప్రమాద సమయంలో ఇద్దరు మహిళలు ఉన్నట్లు తెలుస్తోంది. వారు ఇద్దరూ కూడా మద్యం సేవించి కారు అత్యంత వేగంతో నడిపారని స్థానికులు అంటున్నారు. ఢీకొట్టిన తర్వాత అక్కడే కొద్ది క్షణాలు కారు ఆపారు. కానీ జనాలు గుమిగూడటం గమనించి అక్కడి నుంచి పరారయ్యారు కారులో ఉన్న మహిళలు. అయితే.. ఇదంతా అక్కడే ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కారు నెంబర్ ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో పడ్డారు. కాగా.. ప్రమాదంలో జీహెచ్ఎంసీ సర్కిల్ మేనేజర్ జి.బాలచందర్ తీవ్రంగా గాయపడ్డారు. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు అధికారులు. ళి మూడు రోజుల క్రితమే హైదరాబాద్ శివారు సన్ సిటీ వద్ద ఇలాగే ఓ కారు ప్రమాదంలో ముగ్గురు చనిపోయారు. మార్నింగ్ వాకర్స్‌పైకి కారు దూసుకెళ్లడంతో ఇద్దరు మహిళలతో పాటు మరొకరు అక్కడికక్కడే మృతి చెందారు. అతివేగమే ప్రమాదానికి కారణం . మహిళలు రోడ్డు పక్కగా వాకింగ్ చేస్తున్న సమయంలో కారు అదుపు తప్పి వారిపైకి దూసుకుపోయింది. ఇందులో ముగ్గురు యువకులు ఉన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత వారు కారును అక్కడ వదిలేసి.. నింపాదిగా పుట్టిన రోజు వేడుకలకు ఏర్పాట్లు చేసుకోవడానికి వెళ్లిపోయారు. ప్రాణాలు తీసి ఇలా వెళ్లిపోతారా అని అంతా ఆశ్చర్యపోయారు. బంజారాలిస్ ఘటనలోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. ఓ మనిషిని ప్రాణపాయంలోకి నెట్టేసి.. ఏ మాత్రం మానవత్వం లేకుండా.. కనీసం ఆపకుండా వెళ్లిపోయారు కారులో ఉన్నవారు.

# రాష్ట్ర ప్రభుత్వం ధరల నియంత్రణకు చర్యలు

**విజయవాడ, జూలై 7 :**

ఏపీలో ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు బీజేపీ ఏపీ ప్రధాన కార్యదర్శి మాధవ్. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కిలో టమాట రూ. 150కి అమ్ముతున్నారని, నూజివీడు మామిడి ధర కంటే టమాట ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. టమాటనే కాదు.. నిత్యావసరాల ధరలు పెరిగాయని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ధరల నియంత్రణకు చర్యలే తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. కిసాన్ రైలు ద్వారా ధరలను నియంత్రించొచ్చు.. కానీ రాష్ట్ర ప్రభుత్వ చర్యలే తీసుకోవడం లేదని ఆయన అన్నారు. వినిధ పంటలకు మద్దతు ధర కల్పించే అంశంలోనూ మంత్రులు విఫలమయ్యారన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యల్లేవని ఆయన అన్నారు. ఎల్జీ పాలిమర్స్ విషయంలో నష్టపరిహారం ఇచ్చి జగన్ ప్రభుత్వం చేతులు దులుపుకుంటోందని ఆయన ధ్వజమెత్తారు. మేం వైసీపీపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రధానిని సీఎం జగన్ కలిస్తే మేం బీజేపీకి దగ్గరగా ఉన్నామని వైసీపీ నేతలు చెప్పుకుంటున్నారని ఆయన అన్నారు. జగన్ ప్రభుత్వ అవినీతిని ప్రధాని తప్పు పట్టారని ఆయన తెలిపారు. పొత్తుల విషయం తమ జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని మాధవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పొత్తుల మీద అనేక రకాలుగా ప్రచారం జరుగుతుందన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రానికి స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

**జగిత్యాల,**

జిల్లా పరిధిలో వేధింపులు, హత్యాచారం, నిరాధరణకు గురైన బాధిత మహిళలకు, బాలలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్టు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ రాష్ట్ర పోలీసు, మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో సహాయ సహకారాలను అందించేందుకు ప్రభుత్వ అదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రాల నిర్వహణకు నూతన భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబర్చుడం జరిగింది. ఈ మేరకు జగిత్యాల జిల్లా పరిధిలో సైతం భరోసా కేంద్రం భవన నిర్మాణం చెపట్టే స్థలాన్ని జిల్లా ఎస్పి ఎగ్గడి భాస్కర్ శుక్రవారం హౌసింగ్ బోర్డు లోని నూతనంగా నిర్మిస్తున్న సఖి సెంటర్ దగ్గర ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రకాష్, టౌన్ ఇన్స్పెక్టర్ నటేశ్ ,రూరల్ సి.ఐ ఆరిఫ్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

# పట్టాలపైకి మరో 2 వందేభారత్ లు

**లక్నో, జూలై 7 :**

హైస్పీడ్ ట్రాక్‌లపై నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు శుక్రవారం జోధ్‌పూర్ నుండి తన ప్రయాణాన్ని ప్రారంభించనుంది, జోధ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో సన్నాహాలు పూర్తయ్యాయి. ఈ ప్రారంభోత్సవాన్ని ఘనంగా, చారిత్రాత్మకంగా నిర్వహించనున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ నుంచి రాజస్థాన్‌కు వెళ్లే రెండో వందేభారత్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించనున్నారు. అదనంగా, ప్రధానమంత్రి తన పర్యటనలో మొత్తం రూ. 50 వేల కోట్ల విలువైన వివిధ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేస్తారు. ఈ రైలు ప్రారంభ రోజున అంటే జూలై 7న గోరఖ్‌పూర్ నుండి లక్నో మధ్య నడుస్తుంది, అయితే ఆ తర్వాత ఈ రైలు జూలై 9 నుండి గోరఖ్‌పూర్ నుండి లక్నో మధ్య క్రమం తప్పకుండా నడుస్తుంది. ఆదివారం నుంచి సరికొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అయోధ్య లక్నో, గోరఖ్‌పూర్‌కు కేవలం రెండు గంటల దూరంలో మాత్రమే ఉంటుంది. ఎనిమిది కోచ్‌ల రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించనున్నారు. 2024లో రామమందిర ప్రారంభోత్సవానికి ముందు.. అయోధ్యలో విమానాశ్రయం పనులు పూర్తయ్యేలోపు ఈ రైలును ప్రారంభిస్తున్నారు .ఇది ఉత్తరప్రదేశ్‌లోని రెండు అతిపెద్ద దేవాలయాలకు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది ? రామజన్మభూమి, గోరఖ్‌నాథ్ ? ఒక అనుకూలమైన తీర్థయాత్ర మార్గంగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతానికి, గోరఖ్‌పూర్ లేదా అయోధ్యలో శతాబ్ది లేదా రాజధాని కనెక్టివిటీ లేదు. వందే భారత్ అయోధ్య, గోరఖ్‌పూర్‌ని బాగా కనెక్ట్ చేసేలా చేస్తుంది. ఇది ఇంతకు ముందు లేదు.

# ప్రేమగా మటన్ బిర్యానీ పెట్టి...

**విజయనగరం, జూలై 7 :**

ఐదు నిమిషాల పడక సుఖం కోసం కొందరు ఆడవాళ్లు కట్టుకున్న భర్తలనే అతి దారుణంగా చంపేస్తున్నారు.. ఇలాంటి ఘటనలు ఈ మధ్య కాలంలో ఎక్కువగా జరుగుతున్నాయి.. ఆ సుఖం కోసం పోలీసులకు చిక్కకుండా మరీ మర్డర్లు చేస్తున్నారు.. తాజాగా ఓ భర్త భార్యకు అదిరిపోయే ట్విస్ట్ ఇచ్చాడు.. తనను చంపబోయిన భార్యను ప్రియుడితో సహా ఊసలు లెక్కపెట్టించాడు.. ఈ షాకింగ్ ఘటన ఆంధ్ర ప్రదేశ్ లో వెలుగు చూసింది.. భర్తకు ప్రేమగా మటన్ బిరియాని వండి ఎక్కడా అనుమానం రాకుండా నిద్ర మాత్రలు కలిపి వడ్డించింది.. ఆ తర్వాత భర్త ఇచ్చిన ట్విస్ట్ కు మైండ్ బ్లాక్ అయ్యింది..వివరాల్లోకి వెళితే.. ఈ దారుణ ఘటన విజయనగరంలో వెలుగు చూసింది.. స్థానిక కుమ్మరివీధిలో నివాసం ఉండే కోటరాజుకు భార్య శ్రీదేవి, పిల్లలు ఉన్నారు. వీరంతా బుధవారం రాత్రి వేళ రోజూలానే నిద్ర పోయేందుకు రెడీ అయ్యారు. పడుకునే ముందు భర్తకు భార్య ప్రేమగా మటన్ బిర్యానీ పెట్టింది. ట్విస్ట్ ఏంటంటే అందులో నిద్రమాత్తలు కలిపింది. భర్త నిద్రలోకి జారుకున్నాక ఎన్నాళ్ల నుంచే వివాహేతర సంబంధం నెరపతున్న ప్రియుడు చిన గోకవీధికి చెందిన గంధవరపు రఘును ఇంటికి పిలిచింది.. అతడితో కలిసి భర్తను ఖతం చేయాలని పక్కాగా స్కెచ్ వేసింది. నిద్రమాత్రలు కూడా ప్రియుడి ద్వారా అంతకుముందే తెప్పించింది. ఇంకేముంది కోటరాజు మెడకు నైలాన్‌తాడు బిగించి చంపేందుకు ఇద్దరూ యత్నించారు..అయితే ఆ సమయంలో భర్తకు మత్తు ఎక్కలేదు.. అతను మెలుకువ రావడంతో బిగ్గరగా కేకలు వేశాడు. దీంతో ఇద్దరూ పారిపోయారు. వెంటనే టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు కోటరాజు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. వారికి బొగ్గులదిబ్బకు చెందిన కేత శ్రీను అనే వ్యక్తి కూడా సాయం చేసినట్లు గుర్తించి అతడిని కూడా అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు.. ఈ ఘటన తో స్థానికులు ఉలిక్కి పడ్డారు.. చూడటానికి అమాయకంగా ఉండే మహిళకు ఇలాంటి బుద్దులు ఉన్నాయా అంటూ ఆశ్చర్య పోతున్నారు.. ఆమెను కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు..

# పవన్ వైసీపీ వైపు నిలబడాలి

**భీమవరం, జూలై 7:**

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో మంత్రి కొట్టు సత్యనారాయణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వచ్చేసినట్టుగా కొన్ని రాజకీయ పార్టీలు హడావుడి పడిపోతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి దైవభక్తి పరాయనుడని, ఆయన తలపెట్టిన ప్రతి కార్యక్రమం వెనుక భగవంతుని ఆశీస్సులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. భగవంతుడు 2014 నుండి రావాల్సిన నిధుల వరద పారిస్తున్నాడని, ఢిల్లీ వెళ్ళి రాష్ట్రం ప్రజల కోసం ప్రధానమంత్రికి చేసిన విజ్ఞాపనలు విని సహృదయంతో నిధులు ఇస్తున్నారన్నారు. అమ్మవారి పేరుతో ఉన్న వాహనం ఎక్కి అసత్యాలు పలుకుతూ దుర్మార్గుడైన చంద్రబాబు నాయుడు కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రయత్నాలు ఏ రకంగానూ ఫలించవన్నారు. వ్యక్తిగత స్వార్థం కోసం చంద్రబాబును ఆశ్రయించిన అతని విధానాన్ని తప్పుపడుతున్నామని ఆయన వ్యాఖ్యానించారు. ఒక సామాజిక వర్గాన్ని అడ్డుపెట్టుకుని, ఆ సామాజిక వర్గానికి అన్యాయం చేసేలాగా మాట్లాడే ప్రతి మాటని ఖండిస్తున్నామని కొట్టు సత్యానారాయణ తెలిపారు. నువ్వు స్థాపించిన పార్టీ సిద్ధాంతపరంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయాలని హితవు పలికారు. వారాహి దేవి అనుగ్రహం కలగాలంటే పవన్ కళ్యాణ్ ధర్మం పక్షం వహించాలన్నారు కొట్టు సత్యనారాయణ. ఇదిలా ఉంటే.. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వారాహి యాత్ర మొదటి షెడ్యూల్ ముగిసిన విషయం తెలిసిందే. అయితే.. తాజాగా రెండో విడత వారాహి విజయ యాత్రను ఆదివారం (జులై9,2023) ఏలూరు నగరం నుంచి ప్రారంభించనున్నట్లుగా జనసేన పార్టీ అధికారికంగా ప్రకటించింది. అదే రోజు సాయంత్రం ఏలూరులో బహిరంగసభ ఉంటుందని జనసేన పార్టీ పేర్కొంది. 9న సాయంత్రం 5గంటలకు పవన్ కల్యాణ్ బహిరంగసభతో యాత్రను మొదలుపెట్టనున్నారని జనసేన తెలిపింది. ఈసారి యాత్ర పశ్చిమ గోదావరి జిల్లా పరిసర నియోజకవర్గాల్లో జరుగనుండటంతో ఏర్పాట్లు చేస్తున్నారు జనసైనికులు.

# పేదల మేలు కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం

**నంద్యాల జూలై 7**

నంద్యాల పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని 7,8, 10,12 వార్డుల లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి,ఓఒఅ ఇషాక్ బాషా, పాల్గొని వార్డు ప్రజల నుండి వచ్చిన సమస్యలను తెలుసుకొని జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను పరిశీలించి సర్టిఫికెట్స్ ను ఎమ్మెల్యే ప్రజలకు అందజేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమార్థం జగనన్న సురక్ష అనే వినూత్నమైన, విప్లవాత్మకమైన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో ఏ ధ్రువపత్రం కావాలన్నా కార్యాలయాలు, అధికారుల చుట్టూ నెలల తరబడి తిరిగేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఇంటికే వద్దకే ధ్రువపత్రాలను అందజేస్తున్నామని అన్నారు. పలు సేవల కోసం, పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువపత్రాలను అందించామని. సంక్షేమ పథకాలు, ప్రజా సమస్యలు సంతృప్తిస్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా నెల రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్విస్తున్నట్లు తెలిపారు. జనన, మరణ, కుల, సిసిఆర్‌సి, రేషన్ కార్డు డివిజహోన్, హౌస్ హోల్డ్ డివిజన్, ఆదాయం తదితర 11 రకాల ధ్రువీకరణపత్రాలను సర్వీస్ ఛార్జ్ లేకుండా ఉచితంగా అందిస్తున్నామన్నారు

## వదిలేసిన వాహనాల స్వాధీనం

**మదనపల్లె**

మదనపల్లె పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విడిచి పెట్టి వెళ్లిపోయిన ఎటువంటి ఆధారాలు లేని స్కూటర్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని టుటౌన్ ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. నేడు మదనపల్లె టుటౌన్ పోలీస్టేషన్ నందు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఎటువంటి ఆధారాలు లేకుండా వదిలిన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని తమ స్టేషన్ నందు ఉంచడం జరిగిందన్నారు. సరైన రికార్డులు చూపెట్టి వారి వాహనాలను తీసుకెళ్లాలని, లేనిపక్షంలో కోర్టు వారి అనుమతితో వేలం వేయడం జరుగుతుందని తెలిపారు.

## జగనన్న ఇళ్లకు శంకుస్థాపన

**తాడేపల్లిగూడెం**

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు మెట్ట మీద థర్డ్ ఆప్షన్ జగనన్న ఇళ్లకు డిప్యూటీ సీఎం కొట్టు, కలెక్టర్ ప్రశాంతి లు శంకుస్థాపన చేశారు. ఇల్లు కడితేనే పట్టాకు విలువ అని నవరత్నాలు అందరికీ ఇల్లు పథకంలో జగనన్న ఇంటి స్థలాలు పొంది ఇల్లు కట్టని లబ్ధిదారులను ఉద్దేశించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ జిల్లా కలెక్టర్ ప్రశాంతి ఉద్బోదించారు.

## కస్తూర్బా విద్యాలయంలో ఫుడ్ పాయిజన్

**వనపర్తి**

వనపర్తి జిల్లాలోని అమరచింత కస్తూర్బా విద్యాలయంలో ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది.రాత్రి భోజనం వికటించి 40 మందికి పైగా విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. కలుషిత ఆహారం తిని తెల్లవారుజామున నాలుగు గంటల నుండి విద్యార్థినులు వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పితో బాధపడ్డారు. దీంతో కస్తూర్బా విద్యాలయం సిబ్బంది వెంటనే విద్యార్థినులను ఆసుపత్రికి తరలించారు. ఆత్మకూరులోని ప్రభుత్వాస్పత్రిలో ప్రస్తుతం అస్వస్థతకు గురైన విద్యార్థినులు చికిత్స పొందుతున్నారు. అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమాచారం తెలియగానే బాధిత విద్యార్థినుల తల్లిదండ్రులు ఆసుపత్రి వద్దకు చేరుకుని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కాగా, ఈ ఫుడ్ పాయిజన్ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎప్పటికప్పుడు పరిశుభ్రత పై చర్యలు

**కౌతాళం**

మండలం కౌతాళం గ్రామం నందు కాలనీ వాసుల వినతి మేరకు మండల నాయకులు దేశాయ్ ప్రహల్లాధ్ ఆచారి వారి సహకారంతో మరియు గ్రామ పంచాయతీ సర్పంచ్ పాల్ దినకర్ ఆధ్వర్యంలో తలారి గేరి అటెండర్ లింగన్న ఇంటిదగ్గర మరియు రామక్కమ్మవ్వ గుడి దగ్గర రెండు పైప్ లతో కల్వర్టు ఏర్పాటు మరియు ఔఖీ నగర్ మసీదు దగ్గర నుండి సొసైటీ వరకు జెసిబి తో డ్రైనేజ్ క్లీనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి ,మాజీ సర్పంచ్ అవతారం ,చౌదరి బసవ ,వడ్డే రామన్న,సక్కరి తిక్కయ్య , ఉమాపతి,సమద్,వార్డ్ మెంబర్ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు

## పట్టణ కాంగ్రెస్ మైనారిటీ ప్రధాన కార్యదర్శిగా హాబీబ్

**జగిత్యాల**

జగిత్యాల పట్టణ కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ హాబీబ్ ను పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు నేహాల్ నియామకం చేసినట్లు ఆయన తెలిపారు..ఈ మేరకు శుక్రవారం స్థానిక ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి నియామక పత్రాన్ని హాబీబ్ కు అందజేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హాబీబ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలను ఏకతాటి పైకి తీసుకు వచ్చి, సమష్టిగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి మైనారిటీ సెల్ కార్యదర్శి మోయిజొద్దిన్, కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజొద్దిన్ మన్సూర్, షకీల్ ఖాన్ పాల్గొన్నారు.

## చదువుల తల్లికి నాగవల్లి దళార్చన

**జగిత్యాల**



జగిత్యాల అర్బన్ కాలనీ తారకరామా నగర్ లో కొండపై వేంచేసి ఉన్న చదువుల తల్లి సరస్వతి మాత ఆలయంలో పవిత్ర ఆషాడ మాసము శుక్రవారం సందర్భంగా మాతలచే నాగవల్లి దళార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీమాతను భక్తులు విశేష సంఖ్యలో దర్శించుకున్నారు. విచ్చేసిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు తీర్థ ప్రసాదము తో పాటు ఆశీర్వచనం చేశారు. అమ్మవారి నామస్మరణతో ఆలయమంతా మారుమోగింది. ఈ సందర్భంగా ఆలయాన్ని సాంప్రదాయ బద్ధంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. విశేష సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ పరిసరాలు అంత పండుగ వాతావరణం సంతరించుకుంది.

# వైష్ణవ్ తేజ్'ఆదికేశవ' ఆగస్ట్ 18న విడుదల



ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ విభిన్నమైన, ఆసక్తికరమైన చిత్రాలను అందిస్తున్నాయి. ఈ రెండు నిర్మాణ సంస్థలు వరుస ఘన విజయాలను అందించడంలో నిమగ్నమై ఉన్నాయి. ఇప్పుడు వారు 'ఆదికేశవ'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ కోసం మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, రీసెంట్ సెన్సేషన్ శ్రీలీల తొలిసారి జతకట్టారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు యాక్షన్ సినిమా ప్రేమికులను అలరించేలా ఆయన చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఆదికేశవ యాక్షన్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా ఇటీవల విడుదలైన కూల్ టీజర్ కూడా యువతను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా కోసం సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రేక్షకుల నిరీక్షణకు ముగింపు పలుకుతూ, ఆదికేశవ సినిమాని ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 18న విడుదల చేస్తున్నట్లు తాజాగా చిత్ర బృందం ప్రకటించింది. శ్రీకరా స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత మలయాళ స్టార్ యాక్టర్ జోజు జార్జ్ ఈ సినిమాతో తెలుగు పరిశ్రమలోకి అడుగు పెడుతున్నారు. అలనాటి తార రాధిక, అపర్ణా దాస్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అత్యంత ప్రతిభావంతుడు, జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించనున్నారు.

తారాగణం: పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల, అపర్ణా దాస్, జోజు జార్జ్, రాధిక

# శాన్ డియాగో కామిక్-కాన్ 2023లో లాంచ్ అవుతున్న మొట్టమొదటి భారతీయ చిత్రం 'ప్రాజెక్ట్ కే'

వైజయంతీ మూవీస్ పాత్-బ్రేకింగ్ ప్రాజెక్ట్ 'ప్రాజెక్ట్ కే' శాన్ డియాగో కామిక్-కాన్ (శాఆఅఅ) 2023లో లాంచ్ అవుతున్న మొట్టమొదటి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించనుంది. ఈ యునిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పాప్ కల్చర్ ఈవెంట్ సెలబ్రేట్ చేసుకోనుంది. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ప్రభాస్ పాత్రను క్యారికేచర్‌గా చూపించారు. పోస్టర్ లో ప్రత్యేక శక్తులతో సూపర్ హీరోగా చాలా స్ట్రాంగ్ గా కనిపిస్తున్నారు .వైజయంతీ మూవీస్ ఆకట్టుకునే సంభాషణలు, మరపురాని పెర్ఫార్మెన్స్ నిర్వహిస్తుంది. ఇండియన్ కల్చర్, సైన్స్ ఫిక్షన్ ప్రపంచం గురించి ఒక గ్లింప్స్ అందిస్తుంది. ప్రత్యేక అతిథులు ఉలగనాయగన్ కమల్ హాసన్, సూపర్ స్టార్లు ప్రభాస్ , దీపికా పదుకొణె, జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు నాగ్ అశ్విన్‌తో కూడిన ఎక్సయిటింగ్ ప్యానెల్‌తో శాఆఅఅ వేడుక జూలై 20వ తేదీన ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఐ క్రియేటర్స్ చిత్రం టైటిల్, ట్రైలర్, విడుదల తేదీని లాంచ్ చేస్తారు, కామిక్-కాన్ వేదికగా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందజేస్తారు. ఈ ప్రత్యేక కార్యక్రమం గురించి దర్శకుడు నాగ్ అశ్విన్ తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, "ఇండియా చాలా గొప్ప కథలు, సూపర్ హీరోలకు నిలయం. మా చిత్రం దీనిని ప్రపంచానికి తెలియజేయడానికి, పంచుకోవడానికి చేసిన ప్రయత్నమని భావిస్తున్నాము. కామిక్ కాన్ మా కథను ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేయడానికి సరైన వేదికను అందిస్తుంది" అన్నారు.




నిర్మాత అశ్వనీ దత్ తన ఆనందం వ్యక్తం చేస్తూ, "భారతీయ చలనచిత్ర పరిశ్రమలోని ప్రముఖ నిర్మాణ సంస్థలలో ఒకటిగా, ఈ అసాధారణ ప్రయాణాన్ని ప్రారంభించడం మాకు చాలా గర్వంగా ఉంది. మన దేశంలోని అతి పెద్ద సూపర్‌స్టార్‌లతో చేతులు కలుపుతూ, భారతీయ సినిమా సరిహద్దులను అధిగమించి మేము కొత్తగా అడుగు వేస్తున్నాం. వరల్డ్ మ్యాప్‌లో భారతీయ సినిమాను చూడాలని కోరుకునే భారతీయ ప్రేక్షకులందరికీ ఇది గర్వకారణమైన క్షణం. కామిక్ కాన్ మాకు వరల్డ్ స్టేజ్."అన్నారు.ప్రాజెక్ట్ ఐ వైజయంతీ మూవీస్ నిర్మిస్తున్న మల్టీ లాంగ్వేజ్ సైన్స్ ఫిక్షన్ చిత్రం, ఇందులో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ వంటి ప్రముఖ తారాగణం, ప్రతి ఒక్కరు కీలకమైన పాత్రలను పోషిస్తూ ఎక్స్ టార్డీనరి చిత్రంగా మలచడంలో దోహదపడుతున్నారు.

# భారీ అంచనాలతో షారూక్ ఖాన్ 'జవాన్'రిలీజ్‌కు రెడీ



బాలీవుడ్ బాద్ షా షారూక్ ఖాన్ లేటెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జవాన్'. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం సెప్టెంబర్ 7న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో భారీ ఎత్తున రిలీజ్ చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అలాగే 'జవాన్' ట్రైలర్‌ను 'మిషన్ ఇంపాజిబుల్' సినిమా థియేటర్స్‌లో ప్రదర్శించబోతున్న సంగతి తెలిసిందే. ఇది వరకే మ్యూజిక్ రైట్స్ విషయంలో సెన్సేషన్ క్రియేట్ చేసిన జవాన్.. తాజాగా మరో రికార్డ్ క్రియేట్ చేసింది. ట్రైలర్ ఇంకా రిలీజ్ కాకముందే ఈ సినిమా థియేట్రికల్ హక్కులు రూ.250 కోట్లకు అమ్ముడు కావటం విశేషం. యాక్షన్ ఎలిమెంట్స్, నటీనటుల అద్భుతమైన ప్రదర్శనతో కూడిన జవాన్ ట్రైలర్ కోసం ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సాధారణంగానే షారూక్ ఖాన్ సినిమాలకు సంబంధించిన హక్కులన్నీ ఫ్యాన్సీ రేట్లకే అమ్ముడవుతుంటాయి. అయితే తాజాగా ఆయన గత సినిమాల రికార్డులను ఆయన తాజా చిత్రాలు దాటేస్తున్నాయి. ఆయన గత చిత్రం పఠాన్ బాక్సాఫీస్ రికార్డులను కొల్లగొట్టింది. ఇప్పుడు జవాన్‌పై భారీ క్రేజ్ క్రియేట్ అయ్యింది. దీంతో ఈ సినిమా థియేట్రికల్ హక్కుల కోసం అందరూ పోటీ పడుతున్నారు. ఇక నాన్ థియేట్రికల్ హక్కులు హాట్ కేకులా అమ్ముడవటం చూస్తుంటే షారూక్ ఖాన్‌కి ఉన్న క్రేజ్ ఎంటనేది స్పష్టమైంది.

షారూక్ ఖాన్ హీరోగా నటించిన ఈ చిత్రాన్ని యంగ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తున్నారు. రెడ్ చిల్లీస్ ఎంటర్టైన్మెంట్, గౌరీ ఖాన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950